
18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 29 సెప్టెంబర్ 2024 పేజీలు : 11

# మళ్లీ బ్లాస్టింగ్‌ల మోత...!

▶▶ నివాస గృహాలపై రాళ్ల వర్షం ▶▶ బెంబేలెత్తుతున్న ప్రజానీకం ▶▶ ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం


జనావాసాలకు సమీపంలో చేస్తున్న బ్లాస్టింగ్
బ్లాస్టింగ్ కారణంగా రాయి తగిలి పగిలిన కారు అద్దం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు28) : అక్కడ ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయం మద్యే ప్రజలు జీవనం సాగిస్తున్నారు... ఏ క్షణాన ఎలాంటి ప్రమాదం పొంచి రానుందో తెలియక ఇంట్లో నే తలదా చు కోవ డాన్ని వారు అలవాటు చేసుకున్నారు.. జనావాసాల సమీ పంలో జరుగుతున్న బ్లాస్టింగ్‌ల కారణంగా తమకు ప్రాణహాని ఉందని అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం మాత్రం శూన్యమేనని మిగతా 2లో

# ఘనంగా నల్సార్ 21వ వార్షిక స్నాతకోత్సవం

▶▶ విద్యార్థులకు బంగారు పథకాలు, పట్టాలు ప్రధానం ▶▶ ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తుంచుకోవాలి ▶▶ హాజరైన సి.ఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, జస్టిస్ పి.ఎస్.నరసింహా, జస్టిస్ అలోక్ అరాధే








మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): నల్సార్ యూనివర్సిటీ 21వ వార్షిక స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథి హాజరై విద్యార్థులకు బంగారు పథకాలు, పట్టాలు అందచేశారు. అలాగే, స్నాతకోత్సవ సందేశం ఇచ్చారు. ఈ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, జస్టిస్ పి.ఎస్. నరసింహా లు పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ఛాన్సలర్ అలోక్ ఆరాధే స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. నల్సార్ రిజిస్ట్రార్ వాసంతి లు పాల్గొన్నారు.

నల్సార్ కృషిని ప్రశంసించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో చేస్తున్న నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానంగా నల్సార్ జంతు సంరక్షణ చట్టాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. మిగతా 3లో

## అధ్వాన్నంగా ఉన్న రోడ్లతో అవస్థలు పడుతున్న ప్రజలు

★ప్రభుత్వాలు మారినా సమస్యల పరిష్కారం లేదు
★గుంతల మాయమైన రోడ్లతో ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు
★గ్రామాలలోని రోడ్లు నరకానికి రహదారులు
★రవాణా సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు
★గిరిజన తండాలకు రవాణా సౌకర్యం కల్పించాలి
★రవాణా వ్యవస్థ మెరుగుపరచాలంటున్న ప్రజలు

3 లో



## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగు చర్యలు చేపట్టాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి

3 లో




# సామాన్యుల జోలికి వస్తే హైడ్రాతో పోరుకు సిద్ధం



▶▶ తమ ప్రాణాలను అడ్డు పెట్టైనా పోరాడుతాం ▶▶ మాజీ మంత్రులు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డిలను కలిసి గోడు వెళ్లబోసుకున్న గండిపేట్ మండలవాసులు
▶▶ అండగా ఉంటామని భరోసా కల్పించిన బీఆర్ఎస్ నాయకులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28) : హైడ్రా సామాన్యుల ఇళ్ల జోలికి వస్తే ప్రభుత్వంపై ఎంత పోరుకైన సిద్ధమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే తమ ప్రాణాలు లెక్క చేయకుండా ప్రభుత్వంపై పోరు సాగిస్తామని గండిపేట్ మండల పరిధిలోని మూసీ బాధితులకు భరోసాను ఇచ్చారు. ఒక్క ఇళ్లును కూడా కూల్చకుండా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడుకుంటామని బాధితులకు మంత్రి హరీష్‌రావు సైతం భరోసా ఇచ్చారు. గండిపేట్ మండలంలోని మూసీ బాధితులు శనివారం బీఆర్ఎస్ భవన్‌లో మాజీ మంత్రులు హరీష్‌రావు, సబితా ఇంద్రా రెడ్డిలను కలిసి వారి సమస్యను వివరించారు. మిగతా 2లో



# గ్రామీణ మహిళలకు ప్రభుత్వం పెద్దపీట





కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (DRDA) తెలంగాణలోని గ్రామీణ పేదల సామాజిక సమీకరణ మరియు జీవనోపాధిని మెరుగుపరచడం ద్వారా పేదరికం తగ్గింపును సులభతరం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస(DRDA) రూపొందించిన మహిళా శక్తి కార్యక్రమాల ప్రణాళికలో భాగంగా శనివారం కేశంపేట్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంగెం గ్రామంలో నాటు కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా ఎదగాలి ఇంటి వద్ద స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో, రవిచంద్ర కుమార్ రెడ్డి, ఏ పి యం వి. భగవంతు, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడ వీరేశం, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి , వై గిరి యాదవ్,ఇబ్రహీం , వెంకటేష్ ,ఏ. ప్రకాష్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సమైక్య సంఘాల మహిళలు గ్రామ సంఘం అధ్యక్షులు విజయ, అర్చన, యాదమ్మ, సీసీలు యాదయ్య, రామచంద్రయ్య, నరసింహులు, మల్లేష్, ఆడిటర్ యాదగిరి, మల్లేష్ జ్యోతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో స్వచ్ఛతకే మొదటి ప్రాధాన్యత : మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 28) : మున్సిపాలిటీలో స్వచ్ఛతకే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రా%శీ%రెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు ఫంక్షన్ హాల్ లో చైర్ పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. అనంతరం పాలకమండలిలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్చ కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటా చెత్త సేకరణ,చెత్త ప్రాసెసింగ్ చేసే విధానం,చెత్త సరైన పద్ధతి లో తొలగింపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పారిశుధ్య సిబ్బందికి హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పారిశుధ్యం పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని, పారిశుధ్య సిబ్బంది తో పాటు మున్సిపాలిటీ ప్రజలందరూ పరిశుభ్రత కు సహకరించాలన్నారు. నూతనంగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. పారిశుద్ధ కార్మికులు అనారోగ్యాలకు గురికాకుండా హెల్త్ క్యాంపులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.బతుకమ్మ పండుగకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్, కొంద్రు మల్లేష్, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, నారని కవిత శేఖర్ గౌడ్,గుండా భాగ్యమ్మ ధనరాజ్,వైద్య విభాగం అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచినీ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరిన తలారి చంద్రశేఖర్



గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఒకటవ వార్డు వెంకటేశ్వర నగర్ కాలనీ, విద్యానగర్ ఫేస్ టూ కాలనీలు, పరిసర కాలనీలకు మంచినీళ్లు అందించాలని జీఎం మహేందర్ నాయక్, మేనేజర్ శ్రీనివాస్లను కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు మహేందర్ నాయక్ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. కొన్నేళ్లుగా మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. బైరాగిగూడ, గంధంగూడ రెండు అతి పెద్ద ట్యాంక్ను నిర్మించి మంచినీరు ఇవ్వడానికి సంవత్సరం క్రితం ప్రారంభించినప్పటికీ నీటిని ఇవ్వడం లేదన్నారు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీఎంను మేనేజర్ను పిలిచి సమస్యలను వివరించారు. వారం రోజులలో మంచినీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ సాగర్, రాములు, నాగిరెడ్డి, తిరుపతి నాయుడు, మన్నెం రవి, సైదులు, నరేందర్, వినయ్, ధనుంజయ్, గజానంద్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ్వాది పార్టీ ప్రధాన కారదర్శిగా కానపురం మహేందర్



కందుకూరు, మేజర్న్యూస్ ( సెప్టెంబర్ 28): సమాజ్ వాది పార్టీ కందుకూరు మండల ప్రధానకార్యదర్శిగా కానపురం మహేందర్ను ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శి కటికెల శ్రీహరి ఆదేశాల మేరకు మహేందర్ను ప్రకటించారు. శనివారం నియామకత్రం అందజేస్తూ పార్టీ బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలపై ఉద్యమించాలని పేర్కొన్నట్లు మహేందర్ తెలిపారు.తనపై నమ్మకంతో ఎస్పీ పార్టీ మండల ప్రధానకారదర్శిగా నియమించిన రాష్ట్ర, జిల్లా ధన్యవాదాలు తెలిపాడు.

## మద్యానికి బానిసై రైతు మృతి...?



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28) : మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన మామిడిపల్లి నరసింహ(35) తండ్రి చంద్రయ్య, కులం యాదవ్, వ్యవసాయం పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు, భార్య ,2 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం తాగుతూ డబ్బుల కోసం భార్యతో గొడవ పడేవాడని, భార్య మామిడిపల్లి అలివేలు తన పెద్దమ్మ గ్రామమైన గంగన్నగూడెం, ఈనెల 16 తేదీన వెళ్లిందని 27 తేదీ శుక్రవారం దత్తాయపల్లి గ్రామంలో తన సొంత వ్యవసాయ పొలంలో మధ్య లో క్రిమిసంహారకమందు కలుపుకొని తాగి మృతి చెందిన విషయము తమ్ముడైన ప్రశాంత్ ద్వారా తెలుసుకొని, కేశంపేట పోలీస్ స్టేషన్ లో నరసింహ భార్య అలివేలు, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిందని ఎస్సై రాజకుమార్ కేసు నమోదు చేసి విచారణ జరిపిస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు.

## సామాన్యుల జోలికి వస్తే హైడ్రాతో పోరుకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి...** మూసీ ప్రక్షాళన పేరుతో సామాన్యుల జీవితాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడుకుంటున్నాడని గండిపేట్ మం డలం మూసీ బాధితులు గుండెలను బాదుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము కబ్జాలు చేయలేదని, పైసా పైసా కూడబెట్టి బ్యాంకుల్లో లోన్లు తీసుకుని కోట్ల రూపాయలను వెచ్చించి ఇళ్లను కొనుక్కున్నామని ఆవేదన చెందారు. ఇప్పుడు వచ్చి మీ ఇళ్లు బఫర్ జోన్లో ఉందని, ఖాళీ చేసి ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని, మీకు డబుల్బెడ్రూం ఇళ్లను ఇస్తామని అధికారులు చెబుతున్నారన్నారు. 20, 30 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో తాము ఉంటూ అన్ని ప్రభుత్వ అనుమతులు తీసుకున్న తరువాతనే తమ నివాసాలను నిర్మించుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు బాగుపడుతారని అనుకుంటే వారి ఉసురు తీస్తున్నారని రోధిస్తున్నారు. తాము ప్రతి సంవత్సరం 30 శాతం ప్రభుత్వానికి పన్నులు కడుతున్నామని, కోట్ల రూపాయల విలువ చేసే నివాసాలను వదిలేసి డబుల్ బెడ్రూం ఇళ్లల్లో ఉండమని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. నెల రోజుల నుంచి నిద్ర రావడం లేదని, ఇదిగో బుల్డోజర్ వస్తుందని పుకార్లతో మానసిక క్షోభను అనుభవిస్తున్నామని అన్నారు. గొంతులో ముద్ద కూడా దిగడం లేదని రోధిస్తున్నారు. తమ ఇళ్లను కూల్చివేస్తే కుటుంబ సభ్యులమంతా చనిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, తమకు వేరే చోట ఇళ్లు కట్టుకునే స్థాయి కూడా లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పెద్ద మనసు చేసుకొని బాధితుల పక్షాన నిలబడాలని కోరారు.

## మళ్లీ బ్లాస్టింగ్ల మోత...!



బ్లాస్టింగ్తో సాయిబాలాజీ కాలనీలో పడిన రాళ్ళు

**మొదటిపేజీ తరువాయి...** వారు భావిస్తున్నారు. షాద్నగర్లో రియల్ వ్యాపారులు లాభాపేక్షతో చేస్తున్న బ్లాస్టింగ్ల కారణంగా చారిత్రకమైన ఆనవాళ్లు కనిపించకుండా పోతున్నాయి. షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని సాయిబాలాజీ కాలనీ సమీపంలో సిరిసంపద పేరుతో వెంచర్ను ఏర్పాటుచేశారు. ఇందులో బాగంగానే ఎంతో చరిత్ర కలిగిన చౌడమ్మ యాడీ గుట్టను రోజువారిగా నాశనం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఇక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చే స్తున్నారు. సాయి బాలాజీ టౌన్షిప్లో జీవనం సాగిస్తున్న ప్రజలను పట్టించుకోకుండా నిత్యం బ్లాస్టింగ్లు చేస్తున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. బ్లాస్టింగ్ ల మూలంగా పెద్ద ఎత్తున రాళ్ళు నివాస గృహాలపై పడుతున్నాయని , ఆరుబయట చిన్న పిల్లలు, వృద్దులు ఉన్న సమయంలో వారిపై ఆ రాళ్లు పడితే పరిస్థితి మిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిత్యం ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని బ్రతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం బ్లాస్టింగ్ కారణంగా సాయిబాలాజీ కాలనీలోనికి రాళ్లు పెద్ద ఎత్తున్న ఎగిరి పడ్డాయి. దీంతో కాలనీలో ఉంటున్న ప్రేమ్రాజ్ తన ఇంటి ముందు నిలిపిన వాహనంపై రాయి పడి అద్దం ద్వంసం అయ్యింది. ఈ విషయాన్ని 100 ద్వారా పోలీసులకు సమాచారమిస్తే అక్కడికి వచ్చిన పోలీసులు వాటిని పరిశీలించి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చే యాలని సూచించినట్లు వారు తెలిపారు. అయితే గతంలో పలు మార్లు పోలీసులకు ఫిర్యాదు చేశామని, జనావాసాలకు సమీపంలో బ్లాస్టింగ్కు అనుమతులు ముగిసిపోయాయని ఇక నుండి మీకు ఎలాంటి ఇబ్బంది ఉండవని మూడు నెలల ముందు పోలీసులు తెలిపారని వివరించారు. కాని మళ్ళీ వెంచర్ నిర్వాహకులు ఎలా బ్లాస్టింగ్ చేస్తున్నారో అర్ధం కావడం లేదంటున్నారు. జనావాసాలకు సమీపంలో ఇలా ఇష్టం వచ్చినట్లు బ్లాస్టింగ్లు నిర్వహిస్తున్నా అధికార యంత్రాంగం స్పందించక పోవడంపై కాలనీ వాసులు గుర్రు మంటున్నారు. పెద్ద పెద్ద రాళ్ళు ఇండ్లపై పడుతున్నా ఎవరూ తమ గోడును అర్ధం చేసుకోవడం లేదని, గడువు ముగిసింది మళ్ళీ బ్లాస్టింగ్లు ఉండవని చెప్పిన తరువాత ఇప్పుడు ఏం జరుగుతుందని వారు ప్రశ్నించారు. చౌడమ్మ యాడీ గుట్ట బ్లాస్టింగ్ (నిర్వ్యార్యం) వ్యవహారంపై పలు రాజకీయ పార్టీల నేతలు స్పందించారు. ఏకంగా ఆ ప్రాంతానికి వెళ్లి బ్లాస్టింగ్ తీరును తప్పుపట్టిన సంఘటనలు లేకపోలేదు. ఇంత జరిగినా సీన్ రిపీట్ అవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లడవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు ప్రశాంత జీవన వాతావరణాన్ని కలిపించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## కేశంపేట్ మండలంలో 35862 ఓటర్లు




కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): మండల పరిషత్ కార్యాలయం మరియు అన్ని గ్రామ పం చాయతీ కార్యా లయంలో గ్రామ పంచాయతీ వార్డుల వారిగా తుది ఓటర్ లిస్టు జాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోమొత్తము గ్రామపంచాయతీలు, 29 , వార్డులు260, ఓటర్లు 35862 గా లిస్టులో ప్రచురించడం జరిగింది. మహిళలు17848, పురుషులు 18013, ట్రాన్స్ జెండర్లు (హిజ్రాలు)–01,మొత్తం 35862 ఓటర్లు గా నూతన ఓటర్ లిస్ట్ ప్రచురించినట్లు ఎంపీడీవో తెలిపారు.

# ఘనంగా నల్సార్ 21వ వార్షిక స్నాతకోత్సవం



స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న రాష్ట్రపతి

**మొదటిపేజీ తరువాయి...**

జంతు సంరక్షణ చట్టాల అవగహన అత్యవసరం అని అన్నారు. ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తుంచుకోవాలని రాష్ట్ర పతి ఉద్బోధించారు. నిజాయితీ, ధైర్యం, విలువలకు కట్టుబడి సానుకూల సామాజిక మార్పులకు సారథులు గా నూతన స్నాతకులు ఉండాలని కోరారు. బంగారు పతకాల విజేతలలో బాలికలు, బాలురు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని ముర్మ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో అనేక ఉన్నత విద్యా సంస్థలలో బాలికా విద్యార్థులు మంచి ప్రతిభను చూపుతున్నారు అని ఆమె కొనియాడారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ కుమార్తెలు తమ ఉన్నత ప్రదర్శనతో మనల్ని గర్వపడేలా చేస్తున్నార న్నారు. నల్సార్ గ్రాడ్యుయేట్లు సామాజిక న్యాయం, అభివృద్ధికి సమర్థవంతమైన సాధనంగా ఉండాలన్నారు.నల్సార్ వైస్ ఛాన్సలర్ ప్రొ. కృష్ణదేవరావు స్వాగతోపన్యాసం చేస్తూ, హక్కుల చట్టాలు, బాలల హక్కులు, ఖైదీల హక్కులు, సంస్కరణల రంగాలలో నల్సార్స్ సాధించిన విజయాలను వివరించారు. విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహాయం అందించినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నల్సార్ బోధనా అభ్యసన పరిశోధనలను విస్తరించడానికి, యూనివర్శిటీ విద్య విభాగాలను వైవిధ్యపరచడానికి ఉదారంగా సహాయం అందించాలని అభ్యర్థించారు.



పాల్గొన్న ప్రముఖులు

**57 బంగారు పథకాలను ప్రధానం చేసిన రాష్ట్రపతి:**

ఈ సందర్భంగా 57 బాగారు పతకాలను రాష్ట్రపతి విద్యార్థులకు ప్రధానం చేశారు. బీ.ఏ ఎల్.ఎల్.బి కి చెందిన భవ్య జోహారి. డి పది బంగారు పతకాలతో అగ్రస్థానంలో ఉండగా, అదే తరగతికి చెందిన కుమారి అమిషి ఏడు పతకాలతో రెండవ స్థానంలో నిలిచారు. నల్సార్ ఛాన్సలర్ జస్టిస్: అలోక్ ఆరాధే, గౌరవ అతిథి, జస్టిస్ పి.ఎస్. నరసింహ లు పట్టభద్రులైన విద్యార్థులకు పథకాలను అందజేశారు. ఈ స్నాత కోత్సవం లో మొత్తం 582 డిగ్రీలను ప్రదానం చేశారు. వాటిలో ఎనిమిది పీ.హెచ్.డి లు, లా, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ 68లు, 48 మాస్టర్స్ డిగ్రీలున్నాయి. అలాగే, 115, 28 బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ లా బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో, ప్రదానం చేశారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగు చర్యలు చేపట్టాలి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగు జాగ్రత్త చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులను వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జాతీయ రహదారులపై అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు, రవాణా, జాతీయ రహదారులు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రమాద స్తలాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాల నివారణకు పోలీసు, రెవెన్యూ, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, పంచాయతీ కార్యదర్శి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల ఇంజనీర్లను భాగస్వామ్యం చేస్తూ కమిటీ వేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కమిటీల ఆధ్వర్యంలో ప్రమాద స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదికలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన బాధిత కుటుంబాలకు మార్గదర్శకాలకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే క్రమంలో ఘటనా స్థలంలో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలించడం, అత్యవసరమైన సేవలు అందించిన వారిని గుర్తించి వారికి తగు ప్రోత్సాహకాలు అందించాలన్నారు. పరిగి, కొడంగల్, పోలీస్ , రవాణా, జాతీయ రహదారుల అధికారులు సంయుక్తంగా ప్రమాదకర స్తలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదాలకు గల కారణాలను స్పష్టంగా తెలుసుకొని ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారికి గ్రామాల నుండి కలిపే అనుసంధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించాలని అదేవిధంగా అవసరమైన స్థలాల్లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఇ.ఇ ఉమేష్ , ఆర్ అండ్ బి ఇన్చార్జి ఇ.ఇ. శ్రీధర్ రెడ్డి లతోపాటు తాండూర్, వికారాబాద్, కొడంగల్, పరిగి డిఎస్పీలు, ఎక్సైజ్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఉన్న రోడ్లతో అవస్థలు పడుతున్న ప్రజలు



గిరిజన తండాలకువెళ్లే రోడ్డులో దిగబడిన బైకు.

కుల్కచర్ల, మేజర్న్యూస్ (సెప్టెంబర్28): గ్రామీణ ప్రాంతంలోని అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రం నుంచి గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలకు రవాణా వ్యవస్థ సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. రోడ్డు వర్షానికి కోతకు గురై రోడ్డు గుంతలగా ఏర్పడి ప్రయాణానికి రోడ్డు అనుకూలంగా లేకుండా పోవడంతో ప్రజల రోడ్డుపై ప్రయాణించి ప్రమాదానికి గురై మరణిస్తున్నారు. వాహనదారులు అంగ వైకల్యానికి గురవుతున్నారు. మండల పరిధిలోని అనంతసాగర్,చెరువుముందలి తండా,బిందెం గడ్డతండా, టేకులతండా, రోకటిగుట్టతండా, బండమీది తండా, కొన్ని తాండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారు. కానీ దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్న చందనంగా ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యలను పరిష్కరించడంలేదని వారు వాపోతున్నారు.వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులుపడుతున్న ప్రజలను సమస్యలు పరిష్కరించాలనే విన్నవించినప్పటికీ ప్రజా ప్రతినిధులుగాని, అధికారులుగాని పట్టించుకోవడం లేదని గ్రామాలలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం నుంచి గ్రామాలకు వెళ్లి మట్టి రోడ్డు వర్షాకాలంలో కోతకు గురె పూర్తిగా గుంతలమయంగా మారుతుంది. ఆస్పత్రులకు వెళ్లాలన్నగాని రోడ్డుసౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



వర్షానికి కోత గురైన రోడ్డు.

# లోక్ అదాలత్ లో 2740 కేసులు పరిష్కారం

## వికారాబాద్ జిల్లా జడ్జి సి. శ్రీనివాస్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 2740 కేసులు పరిష్కరించినట్లు జిల్లా జడ్జి సి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ కుటుంబంకు ఆర్థిక సహాయం



కీసర,మేజర్ న్యూస్: రైతు బీమా పథకం కింద రాంశెట్టి ఆశోక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసింది. గత నెల గుండెపోటుతో బోగారం గ్రామస్థుడు రాం శెట్టి అశోక్ మరణించిన విషయం తెలిసిందే. అశోక్ రైతు సమన్వయ సంఘం లో సభ్యత్వం తీసుకునేందున ఆ కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. కార్యక్రమంలో కీసర మండల రైతు సంఘం అధ్యక్షులు పడమటి నరసింహ రెడ్, కీసర మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరీ జైహింద్ రెడ్డి, మునిగొండ శివయ్య, గనేర్ల సత్యనారాయణ, కల్పగురి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు జనగాం మహేంద్ర భూపతి, సహకార సంఘం బ్యాంకు డైరక్టర్ మచ్చని మల్లేశ్,కాంగ్రెస్ బోగారం గ్రామాశాఖ అధ్యక్షులు. దాసరి బాల నరసింహయాదవ్ పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 28): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచుల పెళ్లిల కోసం ప్రభుత్వం కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకట్రాములుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు, మల్లికార్జున్, మండల ఉపాధ్యక్షుడు బ్యాగరి రాములు, పట్టణ అధ్యక్షుడు రవిగౌడ్, కిష్టప్ప, మల్లేశ్, బాల్‌రాజ్‌గౌడ్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
29 సెప్టెంబర్ 2024

# నేషనల్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 28): నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ ఆర్ సి ఐ రోడ్ లో లైన్స్ భవనం వద్ద నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ, హైదరాబాద్ రీజనల్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛత 2024 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్ ఐ సి అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ సారథ్యంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ హైదరాబాద్ రీజినల్ కార్యాలయం ఆర్ లలితకళ స్థానిక పదహారో డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, జిల్లెలగూడ గీతాంజలి లయన్స్ క్లబ్ ఫౌండర్ చైర్మన్ సొరసాని సుధాకర్ రెడ్డి, రాష్ట్ర బంజారా సంఘం నాయకులు మూడావత్ దీప్లాల్ చౌహాన్ కార్యక్రమానికి సారథ్యం వహించిన ఎన్ఐసి హెచ్ఆర్ఓ అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ భవన్ చుట్టూ ఆర్సిఐ మెయిన్ రోడ్ లో ఉన్న చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య సిబ్బంది కార్యక్రమానికి విచ్చేసిన వారంతా కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ లో సేవలు అందిస్తున్న పారిశుద్ధ సిబ్బంది కామాటీలు నీటి సరఫరా సిబ్బంది ఎలక్ట్రిషన్లు స్వచ్ఛందంగా నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు 150 మందికి స్థానిక కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ మరో 50 మందికి గీతాంజలి లయన్స్ క్లబ్ జిల్లెలగూడ పౌండర్ సొరసాని సుధాకర్ రెడ్డి 250 మందికి వారి సొంత ఖర్చులతో ఒక సంవత్సర కాలం పాటు ప్రమాద బీమా ఒక లక్ష రూపాయలు ఉచితంగా ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈరోజు పారిశుద్ధ్య సిబ్బంది 30 మందిని శాలువలతో సన్మానించి ఒక చిన్న బహుమతిని ఇచ్చే ప్రమాద బీమా ఇన్సూరెన్స్ పత్రాలు అందజేశారు. రెండు మూడు రోజుల్లో మిగతా వారికి కూడా ప్రమాద బీమా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ డిప్యూటీ మేయర్ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు అందరూ మాట్లాడుతూ మన ప్రాంతాన్ని ప్రతి ఇంటి ముందు ప్రతిరోజు శుభ్రపరుస్తూ అత్యవసర సేవలు చేస్తున్న సిబ్బందిని గుర్తించడం ఎంతో గర్వకారణం అని అదే విధంగా వారికి ప్రమాద బీమా ఉచితంగా అందజేయడం అనేది ఆర్థిక సహాయం అందిస్తున్న వారికి ఎంతో అభినందించాల్సిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య సూపర్వైజర్లు కొమ్మని మహేందర్ రంజిత్ గుట్టే బాలకృష్ణ దాసరి జీవన్ కుమార్ ఇంద్రసేనారెడ్డి పారిశుధ్య సిబ్బంది నీటి సరఫరా సిబ్బంది నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు వివిధ హోదాలలో ఉన్న నేషనల్ ఇన్సూరెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం : బీజేఎంసీ మేయర్ మద్దెలతాప్రేమ్‌గౌడ్




గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించడం జరుగుతుందని మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛతా, సంస్కార్ స్వచ్ఛతా అనే థీమ్‌తో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఎలక్ట్రిషియన్లకు టూల్ కిట్స్‌ను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్లంకి సెట్, స్క్రూ డ్రైవర్, టెస్టర్ సెట్ బాక్స్, కటింగ్ ప్లేయర్, సేఫ్టీ చేతి గ్లోవ్, స్పానర్ సెట్ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ఎంతో ముందు చూపుతో ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ మేరకు కార్పోరేషన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. ప్రజలు సైతం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమం స్పూర్తితో మన పరిసరాల పరిశుభ్రతను నిత్య జీవితంలో అలవరుచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర, డిపూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, పర్యావరణ ఇంజనీర్ శ్రావణ్, ఎలక్ట్రిషియన్లు రాజేష్, వేణు, శ్రవణ్, చోటు ఖాన్, సురేష్, అఫ్జల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అధాలత్‌లో సత్వరమే కేసులు పరిష్కారం : సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 28) ః లోక్ అధాలత్‌లో కేసులు సత్వరమే పరిష్కారమవుతాయని సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య అన్నారు. శనివారం చేవెళ్ల కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అధాలత్‌లో జూనియర్ సివిల్ జడ్జీ కిరణ్‌కుమార్, రిటైర్డ్ జడ్జీ సాంబశివరావుతో కలిసి కేసులను పరిష్కరించారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య మాట్లాడుతూ.... లోక్ అధాలత్‌లను సద్వినియోగం చేసుకుని కేసులను రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. చిన్నచిన్న కేసులతో కోర్టు సమయాన్ని వృథా చేయవద్దని వివరించారు. మద్యం సేవించి ఒక్కటి రెండు సార్లు పట్టు పట్టుబడితే మందలించి వదిలేయడం జరుగుతుందన్నారు. ఆసరాగా తీసుకుని మళ్లి మళ్లి మద్యం సేవించి పట్టుబడితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనం ఇవోద్దని తల్లిదండ్రులకు సూచించారు. లోక్‌అధాలత్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 415 పరిష్కరించి రూ.11లక్షల16వేలు జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. 74కేసులను ఇరువర్గాలను రాజీపర్చి పరిష్కరించడం జరిగిందన్నారు. 75చిన్న చిన్న కేసులను పరిష్కరించి రూ.3లక్షల 63వేలు జరిమాన విధించడం జరిగిందన్నారు. 970 పీటీ కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. బ్యాంక్ కేసులకు సంబంధించి 2కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. బ్యాంకుల్లో అప్పు తీసుకుని మొండి బకాయిలుగా ఉన్న రైతులు




లోక్‌అధాలత్‌ను సద్వినియోగం చేసుకుని సెటిల్‌మెంట్ ద్వారా బ్యాంక్ అప్పులు తీర్చుకోవాలన్నారు. మొండి బకాయిలను క్లియర్ చేసుకుంటే మళ్లి బ్యాంకుల్లో లోన్లు తీసుకోవచ్చున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ లోక్ ఆధాలత్‌లో ఏసీపీ కిషన్, పిపి అరవింద్, సీఐ భూపాల్ శ్రీధర్, ట్రాఫిక్ సీఐ వెంకటేశం, ఏఎస్సై చందర్, చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గౌతమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బురాన్ సత్యనందం, న్యాయవాధులు మల్లేశ్‌గౌడ్, కుమార్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ ఓటరు ముసాయిదా తుది జాబితా విడుదల

★1240 అభ్యంతాలు పరిష్కారం, అత్యధికంగా 230 మీర్‌ఖాన్‌పేట్ గ్రామ పంచాయతీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 28): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకోసం గ్రామ పంచాయతీలు, వార్డుల వారిగా అధికారులు ఈ నెల 13వ తేదిన తొలి ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేశారు. ఈ జాబితాలను మండలంలోని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాలలో ప్రదర్శించగా మండలంలో 35 గ్రామ పంచాయతీలలో 312 వార్డులు, 50796 మంది ఓటర్లు ఉన్నట్లు తేలింది. 19 తేది వరకు అభ్యంతరాలు స్వీకరించగా 1240 అభ్యంతరాలు నమోదు అయ్యాయి. అత్యధికంగా మీర్‌ఖాన్‌పేట్ గ్రామ పంచాయతీలో 230 అభ్యంతరాలు వచ్చాయి. వీటన్నింటిని 21 వ తేది నుండి 26 వ తేది వరకు పరిష్కరించి శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో సరిత విడుదల చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలలో తుది జాబితా పంచాయతీ కార్యదర్శులు విడుదల చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో సూపరిండెంట్ సులోచన, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పౌష్టికాహార ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలి

– వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజనీతవీరేందర్‌గౌడ్




నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): పౌష్టికాహార ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని నందిగామ మండలం వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజనీతవీరేందర్‌గౌడ్ కోరారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారి బాలబాలికలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నట్లు మాజీ సర్పంచ్ వివరించారు. ఐసిడిఎస్ పోశణ మాసంలో భాగంగా శనివారం వెంకమ్మగూడలో సామాజిక విజ్ఞాన కళాశాల, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, విద్యార్థుల ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ రజనీతవీరేందర్‌గౌడ్, కార్యక్రమ ఇన్‌చార్జ్‌లు డాక్టర్ అఫీఫా జహాన్, డాక్టర్ స్వరూప రాణి తో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయ తృతీయ సంవత్సర విద్యార్థినీ, విద్యార్థులు హాజరై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ మణెమ్మ ఆధ్వర్యంలో ఆకుకూరలు, కూరగాయలతో ఏర్పాటుచేసిన పోశకాహార ప్రదర్శనను తిలకించి ఏ ఆహారపదార్థాల వల్ల ఎంత విటమిన్, శక్తి లభిస్తుందో గ్రామస్థులకు వివరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, విద్యార్థులతో కలిసి మాజీ సర్పంచ్ రజనీతవీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ పోశకవిలువలు కలిగిన ఆహారపదార్థాలు తీసుకొని తమతో పాటు తమ పిల్లలు ఆరోగ్యంగా, పౌష్టికంగా ఎదిగేలా గర్భిణీలు, బాలింతలు శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅంగన్‌వాడీ టీచర్ మణెమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు రూపమ్మ, కార్యదర్శి సువర్ణ, క్రాంతి పొదుపు సంఘం అధ్యక్షుడు బండ కుమార్, కారోబార్ సిద్ధు, స్థానిక మహిళలు, గర్భిణీలు, అంగన్‌వాడీ చిన్నారులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే మానవాళి మనుగడ

– ఆమనగల్లు మున్సిపల్ అధికారులు




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): మొక్కల పెంపకంతోనే ఆక్సీజన్ చేకూరి జీవకోటి మనుగడ సాధ్యపడుతుందని ఆమనగల్లు మున్సిపల్ అధికారులు అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నర్సరీలో శనివారం ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వసంత, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని వివిధ రకాల మొక్కలు నాటారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది సురేందర్, రామకృష్ణ, మోహిన్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ ట్రస్ట్ రూ.5వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): కడ్తాల్ మండలం గానుగుమర్ల తాండ గ్రామపంచాయతికి చెందిన మూడావత్ సంగడ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 26న సాయంత్రం మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్, తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ శనివారం స్థానిక నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి సంగడ కుటుంబీకులను పరామర్శించి అధైర్యపడొద్దని అండగా తామున్నామని మనోధైర్యం కల్పించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ వెంట మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యనాయక్ బిఆర్‌ఎస్ కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ నాయకులు నర్సింహ్మా, రామచంద్రయ్య, శ్రీను, పాండు, గణేష్ తదితరులు ఉన్నారు.

# సకాలంలో రుణం చెల్లించండి

● పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి
● కొత్తగా రూ.4.33 కోట్ల రుణాలు




మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః రైతులు తీసుకున్న దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను నిర్ణీత వ్యవధిలో చెల్లిం చాలని పీఏసీఎస్ చైర్మన్ పట్లోల్ల అంజి రెడ్డి సూచించారు. పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త రుణాలకు అవ కాశం ఉంటుందని, తద్వారా బ్యాంకు అభ్యున్నతికి దోహదపడిన వారమవుతామని పేర్కొన్నారు. మేకవనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం చైర్మన్ అంజి రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంఘం నుంచి ప్రభుత్వానికి 1290 రైతుల వివరాలు 10.60 కోట్లు పంపగా 665 రైతులకు రుణ మాఫీ అయ్యిందని మిగితా 625 మంది రైతులకు 4.76 కోట్లు రావాల్సి ఉన్నదని తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను రైతులకు రూ.3.00 కోట్ల కొత్త రుణాలను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కాగా ప్రతి రైతు కేవైసీ అప్డేషన్ చేసుకోవాలని తెలిపారు. గిడ్డంగి నిర్మాణం..పీఏసీఎస్ పాలకవర్గం తీసుకున్న చొరవతో ప్రభుత్వం అమ్రేదిఖుర్దు గ్రామం లో 1.04 ఎకరాల భూమిని కేటాయించింది అని తెలిపారు. ఈ స్థలంలో ధాన్యం నిల్వకు గిడ్డంగితో పాటు అందరికీ అన్నీ విధాలుగా ఉపయోగపడే విధంగా నిర్మించాలని పాలకవర్గం తీర్మానించినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమం లో ప్రాంతీయ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ నారాయణ్ రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు బొబ్బిలి వినయ్ కుమార్, డైరెక్టర్ టేకులపల్లి రాజు,బోయిని శేకర్, సోం రెడ్డి, లంబాడీ బాన్య, పోచమ్మ, సువర్ణ, సుదర్శన్ రెడ్డి, బగయ్య, గోపాలరెడ్డి,మల్లయ్య, పార్వతమ్మ తదితర రైతులు, సంఘం సెక్రటరీ బాలకృష్ణ స్టాఫ్ అసిస్టెంట్ మొహమ్మద్ జహంగీర్, యాదయ్య,కృష్ణ పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

● హై కోర్ట్ ఆదేశాలు పాటించాలి
● ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయాలి ● సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)ః సర్పంచులు గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ది పనులకు సంబంధించిన నిధులు మూడు నెలల్లో ఇవ్వాలన్న హై కోర్ట్ అదేశాలు పాటించాలని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షుడు కె. రాజిరెడ్డి. సంబంధిత జిల్లా స్థాయి అధికారులకువిజ్ఞప్తి చేశారు. చేసిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదని హనుమకొండ జిల్లా పరకాల మండలం లక్ష్మి పురం సర్పంచ్ అముదాలపల్లి మల్లేశం గౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఈ నెల 11వ తేదీన తీర్పును వెలువరిస్తు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేస్తే యేడాది పొడువున బిల్లులు ఇవ్వక పోవడం ఏంటి అని హై కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఒది వాళ్ళు కాంట్రాక్టర్లు కాదు పనులకు బిడ్ లు వేసి దక్కించుకొరు కదా అని ప్రశ్నించి మూడు నెలల్లో దశల వారీగా బిల్లులు ఇవ్వాలనిరాష్ట్ర పంచాయతీ కమిసినర్కు ఆదేశాలు ఇవ్వగా కమిస్నరు అక్కడి నుండి జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చి నిధులు కూడా రిలీజ్ అయినట్టు సమాచారం ఉందని ఇప్పటికీ వికారాబాద్ జిల్లాలో వివిధ మండలాల వారీగా కనీసం కోర్టు ఆదేశాల మేరకు కూడా సర్పంచులకు బిల్లుల కోసం ఎంబి లు ఇతర డాక్మెంట్లు ఇవ్వాలని కూడా అడగక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని జిల్లా వ్యాప్తంగా మాజీ సర్పంచులు విమర్శిస్తున్నారు. అధికారులు స్పందించి మండలాల వారీగా సర్పంచుల బకాయిల వివరాలు సేకరించి బిల్లులు ఇవ్వాలని సర్పంచుల సంగం నాయకులు రాజిరెడ్డి అధికారులను కోరుతున్నారు.

**ఉచితాలతో వ్యవస్థలు నిర్వీర్యం**

అధికారం కోసం అన్నీ పార్టీలు ఉచిత పథకాలకు తెర తీయడం తో కమ్యూనిటీ వ్యవస్థలు అన్ని దెబ్బ తింటున్నయి అని పలు రాజకీయ పార్టీల నాయకులు పేర్కొంటున్నారు. అధికారం కోసం అన్ని రాజకీయ పార్టీలు విపరీతమైన ఉచిత హామీలతో విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పన, వ్యవసాయం, విద్యుత్ వంటి ప్రధాన వ్యవస్థలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఉచితాలతో కమ్యూనిటీ వ్యవస్థల అభివృద్ధి పనులకు ఆటంకం జరుగుతుంది అని మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు రాజిరెడ్డి అభిప్రాయ పడ్డారు.

# వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రాజేశ్‌రెడ్డి



తిరుపతిరెడ్డి చేతుల మీదుగా
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామక పత్రం
అందుకుంటున్న రాజేశ్‌రెడ్డి




రాజేశ్ రెడ్డి, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 28): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డికి నమ్మకస్తుడిగా, అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన బొంరాస్‌పేట్ మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రాజేశ్‌రెడ్డికి వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవీ వరించింది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులకు ఈ నెల 26న ఉత్వర్వులు వెలువడగా శనివారం బొంరాస్‌పేట్ మండలంలో పర్యటించిన తిరుపతిరెడ్డి రాజేశ్‌రెడ్డికి నియామక పత్రం అందించారు. అనంతరం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో రాజేశ్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు, మండల ఉపాధ్యక్షుడు సంగెపల్లి నర్సిములుయాదవ్, శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు కిష్టప్ప, సీనియర్ నాయకులు మల్లికార్జున్, వెల్లేశం తదితరులు పాల్గొన్నారు.

★ అంచెలంచెలుగా ఎదుగుతూ.. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవీ

బొంరాస్‌పేట్ మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రాజేశ్‌రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబానికి నమ్మకస్తుడిగా, సన్నిహితుడిగా ఉన్నారు. అప్పట్లో రేవంత్‌రెడ్డి కొత్తగా కొడంగల్ నియోజకవర్గానికి వచ్చినప్పటి నుంచి ఆయన వెంటే నడుస్తూ వచ్చారు. రాజేశ్‌రెడ్డి 2006లో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించగా 2011 వరకు టీడీపీ తరపున పోటీ చేసి ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజలకు సేవలు అందిస్తూ వచ్చారు. రాజేశ్‌రెడ్డి పార్టీలో క్రియాశీలకంగా పని చేయడంతో అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి 2010లో మండల అధ్యక్షుడిగా నియమించారు. పదేళ్ల పాటు మండల అధ్యక్షుడిగా కొనసాగుతూ మండల ప్రజలకు సేవలు అందించారు. అనంతరం 2014లో టీడీపీ తరపున ఆయన సతీమణి జ్యోతిరెడ్డి జడ్పీటీసీగా గెలుపొంది సత్తా చాటారు. ఈ క్రమంలో రేవంత్‌రెడ్డి టీడీపీని వీడి కాంగ్రెస్‌లో చేరడంతో రాజేశ్‌రెడ్డి కూడా రేవంత్‌రెడ్డి వెంబడే మండల క్యాడర్‌తో వెళ్లారు. తాజాగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా తనకు పదవీ దక్కడంతో ఎనుముల కుటుంబానికి రుణపడి ఉంటానని రాజేశ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



రాజేశ్‌రెడ్డికి స్వీట్లు తినిపిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

# మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలు ఎదగాలి

● కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి




సమావేశంలో మాట్లాడుతున్న దేవీ కిషన్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః మగ పిల్లలతో పాటు ఆడపిల్లలను సమానంగా ఎదగాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా మహిళా సాధికారత, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం ద్వారా విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వల్ల సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఆడ, మగ అనే తేడాలు పిలిచే పిలుపులో ఉండాలి తప్ప చూపించే ప్రేమలో ఉండకూడదన్నారు. దీనిని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలన్నారు. అమ్మాయిలు ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని, బాగా చదువుకొని ఉన్నతస్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాలలలో విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు రాజు, వరలక్ష్మి, బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల పంచాయతీ అధికారిగా భాస్కర్ గౌడ్



నూతనంగా మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్ సన్మానిస్తున్న అధికారులు.

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27)ః మండల పరిషత్తు కార్యాలయంలో నూతనంగా మండల పంచాయతీ అధికారి(ఎంపీ ఓ) భాస్కర్ గౌడ్ ను నియమించామని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి రామకృష్ణ తెలిపారు.నూతన పంచాయతీ అధికారిగా కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ బాధ్యతలు అప్పగించడం జరిగిందని అయన తెలిపారు. మండల పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన పంచాయత్ కార్యదర్శి భాస్కర్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరిండేట్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి
● బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్



అంతారం, చెరువు ముందలి తండాలో లబ్ధిదారులకు
సబ్సిడీ పత్రాలను అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండలం పరిధిలోని అంతారం, చెరువుముందలి తండాలో మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ గ్యాస్ పథకం లబ్ధిదారులకు ఎంపీడీవో రామకృష్ణ నాయక్ చేతుల మీదుగా సబ్సిడీ గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తామన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన పత్రాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు ఎవరు కూడా అపోహలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు ఎల్లమ్మ, జ్యోతి, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, స్థానిక నాయకులు జలీల్, గోపాల్, శ్రీనివాస్ నాయక్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్‌నేత మోత్యానాయక్‌కు కడసారి వీడ్కోలు

▶▶ అనారోగ్యంతో బాదపడుతూ కడ్తాల్ మాజీ ఎంపిపి భర్త దేపావత్ మోత్యానాయక్ మృతి ▶▶ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, వివిధ పార్టీల నేతలు ▶▶ మోత్యానాయక్ అంతిమయాత్రకు తరలివచ్చిన వివిధ పార్టీల నేతలు, గ్రామస్థులు, బంధువులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): కడ్తాల్ మండల తాజా మాజీ ఎంపిపి దేపావత్ కమ్లీ భర్త, కాంగ్రెస్ సీనియర్ నేత, డిఎంకె ఫంక్షన్‌హాల్ అధినేత దేపావత్ మోత్యానాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జక్కుల చిత్తరంజన్‌దాస్, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ తాజా మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ ఎంపిటిసిలు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, పాత్లావత్ లచ్చిరాంనాయక్, పాలకూర్ల అద్దాల రాములుగౌడ్, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, మైసిగండి మాజీ సర్పంచ్‌లు రామావత్ తులసీరాంనాయక్, మాధారం శేఖర్‌గౌడ్‌లతో పాటు మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, నర్సంపల్లి మాజీ సర్పంచ్ నేనావత్ హన్మానాయక్, కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, కొండల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసంగ్ నాయక్, కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మోత్యానాయక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి కమ్లి, కుటుంబీకులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఓదార్చారు. అనంతరం





జాతీయ రహదారిపై బంధువులు, కుటుంబీకులు, వవిధ పార్టీల నేతల మధ్య మోత్యానాయక్ అంతిమయాత్ర నిర్వహించి మైసిగండి సమీపంలోని వ్యవసాయక్షేత్రంలో మోత్యానాయక్‌కు అంత్యక్రియలు నిర్వహించి కడసారి వీడ్కోలు పలికారు.

# మజీద్‌పూర్ సీలింగ్ భూముల వివాదం పై సమావేశం

▶▶ రెండు వర్గాలతో చర్చించిన తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి ▶▶ లభ్యమైన సీలింగ్ భూమి రికార్డు- ఇరు వర్గాల వద్ద ఉన్న పత్రాల పరిశీలన ▶▶ రెండు వారాల్లో పూర్తిస్థాయి విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తాం ▶▶ అప్పటి వరకు ఎవరు ఎలాంటి నిర్మాణ పనులు చేపట్ట వద్దని తహశీల్దార్ ఆదేశం





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-28): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీద్‌పూర్ గ్రామంలో వివాదాస్పద సీలింగ్ భూముల పై తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి శనివారం సీలింగ్ భూమి రైతులు-లక్ష్మయ్య కుటుంబ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలోని సర్వే నెంబర్లు 161,162,163,164లలో 1993వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం గ్రామానికి చెందిన 143 మంది పేద రైతులు కెటాయించడం జరిగిందని రైతులు తహశీల్ధార్‌కు తెలిపారు. కాగా కబ్జాలో ఉన్న రైతులకు నేటికి కూడ పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వలేదని పసిగట్టిన కొంత మంది అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై సీలింగ్ భూమిలోంచి 17 మంది రైతులకు సంబంధించిన 18 ఎకరాల భూమిని ఓ వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని రైతులు తహశీల్ధార్ ముందు వాపోయారు. అక్రమంగా సీటింగ్ భూములను కాజేసి చేసుకున్న రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని అనేక సార్లు సంబధిత అధికారుల చుట్టు తిరిగి వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి సైతం గతంలో సీలింగ్ భూములను పరిశీలించి రెండు వర్గాల వారికి నోటీసు జారీ చేయాల్సిందిగా ఆదేశించడంతో తహశీల్ధార్ ఇరు వర్గాలు తమ ముందు హాజరు కవాల్సిందిగా తహశీల్ధార్ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం సీలింగ్ భూమి రైతులు, కసారగోని లక్ష్మయ్య ఆయన కుటుంబ సభ్యులు తహశీల్ధార్ ముందు హాజరైయ్యారు. ఇరు వర్గాల వారి వాదనలు విన్న ఆయన వారి వద్ద ఉన్న సీలింగ్ భూమి ధృవ పత్రాలను తహశీల్ధార్ పరిశీలించారు. సీలింగ్ భూమికి సంబంధించిన రికార్డు గతంలో దొరకలేదని, రికార్డులన్ని పరిశీలించగా ప్రస్తుతం సదరు భూమికి సంబంధించిన రికార్డు లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా సీలింగ్ రైతులు తమకు ప్రభుత్వం 1993లో అందజేసిన సర్టిఫికెట్లను రైతులు తహశీల్ధార్‌కు చూపించారు. వివాదాస్పద మజీద్‌పూర్ సీలింగ్ భూములను త్వరలోనే సందర్శించి రెండు వారాల్లో క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పూర్తిస్థాయి నివేదకను ఉన్నతాధికారులకు అందజేస్తాని తెలిపారు. అప్పటి వరకు ఇరు వర్గాల వారు ఎవరు కూడ సదరు భూముల్లో ఎలాంటి నిర్మాణ పనులు చేపట్ట వద్దని తహశీల్ధార్ ఆదేశించారు. ఈ సమావేశంలో నాయకులు మేడిపల్లి వెంకటేష్, మేడిపల్లి నరసింహా, కక్కెర్ల జంగయ్య, శ్రీధర్, నగేష్, ఎం.శంకర్, సీలింగ్ భూమి రైతులు బొడిగే నారాయణ, మేడిపల్లి శ్రీశైలం, కావలి యాదయ్య, గోపగోని బాలయ్య, కావాలి సాయికుమార్, ఎడ్ల వీరయ్య, గోపగోని దర్శన్, బొడిగె బాల్‌శెట్టి తదిరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీల్లో సృజనాత్మకత పెంపుకు బాలసభ దోహదం : కెజిబివి ప్రత్యేకాధికారిణి పద్మజ్యోతి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 28): విద్యార్థినీల్లో సృజనాత్మకత పెంపుకు బాలసభ ఎంతగానో దోహదం చేస్తుందని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారిణి పద్మజ్యోతి అన్నారు. సమాజం పట్ల అవగాహన, ఆత్మన్యూనత భావం వంటివి దూరం చేసేందుకు బాలసభ ఉపకరిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం వందేమాతరం ఫౌండేషన్, అక్షరజ్యోతి ప్రోగ్రాం ఆధ్వర్యంలో బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు కేటాయించిన పాత్రలను వారు సమర్థవంతంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినీల ఆట పాటలు, డ్రామాలు, పొడుపు కథలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కెజిబివి పిఈటి సరిత, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, పార్వతి, వసంత, వందేమాతరం ఫౌండేషన్ వాలంటీర్ కవిత, విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 153 కేసులు పరిష్కారం




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28):ఆమనగల్లు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 153 కేసులు పరిష్కారమైనట్లు ఆమనగల్లు సి.ఐ ప్రమోద్‌కుమార్ తెలిపారు. న్యాయమూర్తి స్వరూప కాటం ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ లో ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల మండలాల్లోని వివిధ తగాదాలకు సంబంధించిన కేసులు పరిష్కారమైనట్లు ఆయన వివరించారు. ఇందులో కాంప్రమైజ్ అయిన కేసులు 87 కాగా అడ్మిషన్ కేసులు 66 ఉన్నట్లు సి.ఐ వెల్లడించారు. కార్యక్రమంలో ఏపిపి కార్తీక్, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల మండలాల సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# రహదారి పనుల్లో అలసత్వం చూపొద్దు

★జాతీయ రహదారి పక్కన సైడ్‌డ్రైన్‌కు ఎన్.హెచ్ అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తు చర్యలు చేపట్టాలంటున్న మాజీ సర్పంచ్, గ్రామస్థులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే జాతీయ రహదారి పనుల్లో ఎలాంటి అలసత్వానికి తావులేకుండ నేషనల్ హైవే అథారిటీస్ అధికారులు చర్యలు చేపట్టాలని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి కోరారు. కడ్తాల్ మండల కేంద్రం తలకొండపల్లి చౌరాస్తా ఎదుట జాతీయ రహదారి ప్రక్కన సైడ్ నిర్మాణ మరమ్మత్తులకు గోతులు తీసి వదిలేయడంతో ప్రమాదాలకు నిలయంగా మారి ప్రయాణీకులు , వాహనదారులు, పాదచారులు సైతం ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు అట్టి గోతిని శనివారం స్థానికులతో కలిసి తాజా మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోతిని తీసి వదిలేయడం పట్ల స్థానికుల ఇబ్బందులను ఎన్.హెచ్ డిప్యూటి ప్రాజెక్టు మేనేజర్ భరద్వాజ్‌కు విన్నపించడం జరిగిందని తెలిపారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పకడ్భందీ చర్యలు చేపట్టాలని డిపిఎమ్‌ను కోరినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి చెప్పారు. గోతిని పరిశీలించినవారిలో మాజీ వార్డు సభ్యుడు మూడ అశోక్, రావిచెడ్ బీఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, రావిచెడ్ మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, నాయకులు గోరేటి జంగయ్య తదితరులున్నారు.

## బాటసింగారం పాత హైవే రోడ్డును విస్తరించాలని ఆర్‌అండ్‌బీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డికి గ్రామస్తుల వినతి




అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-28) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం గ్రామంలోని పాత హైవే రోడ్డును విస్తరించాలని కోరుతూ గ్రామస్తులు శనివారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. బాటసింగారం గ్రామంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాత హైవే రోడ్డు లేకపోవడంతో వాహనాల రాకపోకలకు నిత్యం ఇబ్బందులు తలెత్తుతున్నాయని, దీంతో తురుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రాస్తులు రాంరెడ్డికి వివరించారు. ఎదురుగా ఒక వాహనం వస్తే మరో వాహనం పాస్ కావాలంటే ఇబ్బందిగా మారిందన్నారు. గతంలో ఇద్దరు వ్యక్తులు సైతం ఈ మార్గంలో మరణించడం జరిగిందని తెలిపారు. దీనికి తోడు భారీ వర్షాలతో రోడ్డుకు ఇరు పక్కల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు. గ్రామంలోని శివాజీ విగ్రహం నుండి కొత్తగూడం హైవే వరకు ఉన్న పాత హైవే రోడ్డును విస్తరించి రోడ్డు డివైడర్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన రాంరెడ్డి సాధ్యమైనంత త్వరలో రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేస్తామని హామి ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు.

# రైతాంగ అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి


- రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతాం
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- కుల్కచర్లలో పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతన్నల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం పిఎసిఎస్ కనకం మొగులయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చిందని గతంలో ఎన్నడూ లేనివిధంగా కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అనేక మందికి కోట్ల వరకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు 2లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని చెప్పారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ... ఇప్పటివరకు బంగారంపై 1536 మందికి రూ 11కోట్ల 78లక్షలు, స్వల్పకాలిక అప్పులు 1095 మందికి 7కోట్ల 71 లక్షలు, దీర్ఘకాలిక అప్పులు 884 మందికి 24 కోట్ల 70లక్షలు, సేవింగ్ అకౌంట్స్ 938 మందికి 23లక్షల 77 వేలు, ఫిక్స్ డిపాజిట్ 143 మందికి 22 లక్షల 27 వేలు, స్వయం ఉపాధి కోసం 88 మందికి 15 లక్షల 52 వేలు, ఇప్పటివరకు సభ్యుల వాటాధనం 2 కోట్ల 88 లక్షలు పిఎసిఎస్ ద్వారా లబ్ధి పొందారన్నారు. రైతుల సహకారంతో ధాన్యం నిల్వల గిడ్డంగులు, రైస్ మిల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కోరారు. వార్షిక సంవత్సరంకు సంబంధించి నికర ఆదాయం 95 లక్షల 21 వేలు ఉందని చెప్పారు. అనంతరం డిసిసిబి డైరెక్టర్ గా ఎన్నికైన మొగులయ్యను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, సీఈవో బక్కారెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సహకార సంఘం డైరెక్టర్ లు, పేద గ్రామాల పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


డిసిసిబి డైరెక్టర్‌గా ఎన్నికైన మొగులయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## అటవీ శాఖ పనులను పర్యవేక్షించిన ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సి.సువర్ణ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న అటవీ శాఖ పనులను ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సి. సువర్ణ శనివారం సమీక్షించారు.పరిగి రేంజ్ లోని జాఫర్ పల్లి అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌ను సందర్శించి అందులో చేయవలసిన పనులను గురించి సూచనలు ఇచ్చారు. అనంతగిరిలోని ఎక్కువ టూరిజం అభివృద్ధి పనులను చూసి నగర వన యోజన కింద మరిన్ని అభివృద్ధి పనులను చేయాలని సూచించారు. కోటపల్లి రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్, ఎఫ్ఆర్ ఓ శ్యాం కుమార్, రేంజ్ ఆఫీసర్ రాజేందర్, ప్రతిమ,రేంజ్ ఆఫీసర్లు అరుణ సెక్షన్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- బోడుప్పల్ నగర మేయర్ అజయ్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ అజయ్ కుమార్ యాదవ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమౌతుందని బోడుప్పల్ నగర మేయర్ అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు శనివారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 1 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తూ అవసరమైన మేరకు పలు డివిజన్లలో కమ్యూనిటీ హాల్స్,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటి మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కమిషనర్ జి. రామలింగం,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 17వ డివిజన్ కార్పొరేటర్ పోగుల నర్సింహా రెడ్డి,కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, బూక్యా సుమన్ నాయక్, మున్సిపల్ అధికారులు,సిబ్బంది కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌ను అవమానిస్తే ఖబర్దార్: టీఆర్‌యస్‌పై కాంగ్రెస్ ధ్వజం



మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)తెలంగాణా రాష్ట్రంలోనే అత్యున్నత పదవిని అలంకరిస్తున్న స్పీకర్ జి. ప్రసాద్ కుమార్‌పై టిఆర్‌యస్ వారు లేని పోని ఆరోపనలు చేస్తే ఊరుకునేది లేదనీ మర్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు.మర్పల్లి మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో వనివారము ఏర్పాటు చేసినవిలేఖర్ల సమావేశంలో బ్లాక్-2 అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు టిసురేశ్,నాయకులు రామేశ్వర్, రఫీ,ఫస్సీ, ఖలీమొద్దీన్, ఎం.సురేశ్, జి.మల్లేశ్‌యాదవ్,ఎసురేశ్, ప్రభాకర్, వైద్యనాథ్,తదితరులు మాట్లాడుతూ ఇటీవల కొందరు టిఆర్‌యస్ నాయకులు పని కట్టుకొని కాంగ్రెస్,పార్టీ పై,స్పీకర్ ప్రసాద్‌కుమార్ పైనా లేనిపోని ఆరోనలులు చేయడం విఛారకరచనీ వారు ఆగ్రహించారు.నియేజకస్థాయి అభివృద్ధి గురించి సెంట్రల్ మినిస్టర్లచే ఆయన చర్చలు జరుపుతుంటే ఎక్కడొ మృతదేహంతో రాజకీయం చేయడం సిగ్గు చేటనీ .హత్యానేరాలపై పోలీసువారు వారి పని వారు చేసుకు పోతారనీ అందులో ఈ టిఆర్‌యస్ వారికి ఏమీటి పని అని వారు ప్రశ్నించారు.హత్యానేరాలను వెనుకేసుకోవడం మెటిఆర్‌యస్ నాయుకుల పనీ అని వారు విమర్శించారు మర్పల్లి మండలంలో ఇటీవల ఓ గుర్తు తెలియన ఈమృతదేహం లభ్య కావడంతో పోలీసుసలు వారి కోనానా విఛారణ చేస్తే గుమ్మడికాయ దొంగ అంటే తామే భుజాలనుఎగరేయడం అంటే నేరం ఎక్కడుందొ సంధేహం లేదనే చెప్పాలనీ ఆ నేరాలను దాచుకోవడం కోసమే టిఆర్‌యస్ వారు పై స్తాయి నాయకులకు తప్పుడు సమాఛారం ఇచ్చారనీ వారు పేర్కోన్నారు.ఇకముందు ఎ వ్వరైనా కాంగ్రెస్ పార్టీ వారీని కానీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ గారినికానీ విమర్శిస్తే ఊరుకునేది లేదనీ వారు ఆగ్రహించారు.

**మాజీ జడ్పీటీసి మాభూములను లాక్కున్నాడు?**

మర్పల్లి మండల మాజీ జడ్పీటీసి మాభూములను అక్రమంగా బెదిరించి లాక్కున్నాడనీ మండలంలోని కొంశట్‌పల్లీ గ్రామానికి చెంఇదిన ఎర్రోళ్ళ అరుణాకుమారి ప్రభాకర్‌లువిలేఖర్లతో వాపోయారు దాయాదులతో మీకు ప్రాణహీని ఉందనీ ఎంతో కొంతకు అమ్ముకొండనీ మాకు ఉచిత సలహాఇచ్చి తనే కొంత డబ్బులు ఇచ్చి మాభూమిని లాక్కున్నాడనీ వారు వాపోయారు.2 ఎకరాల భూమిని కేవలం 35 లక్షలకేకొనుగోలు చేసి మాకు కొంత డబ్బు మాత్రమే ఇచ్చాడనీ మిగత డడ్డులు అడుగుతే తమ అనుచరులచే పోలీసులచే గతంలో బెదిరించాడనీ మాకు న్యాం చేయాలనీ భాదితులు పేర్కోన్నారు. మాకు జడ్పీటీసి మధూకర్ వారి అనుచరులచే ప్రాణహాని ఉందనీ మమ్మలను కాపాడాలనీ ప్రభాకర్ అరుణాకుమారీలు పోలీసులను వేడుకున్నారు.

## విప్లవ వీరుడు భగత్ సింగ్

- ఘనంగా 117వ జయంతి వేడుకలు
- సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్




మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః విప్లవ వీరుడు భగత్ సింగ్ అని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు.ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీలో రచ్చ కిషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచి, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చిన మహా విప్లవ వీరుడని కొనియాడారు. భారత్‌లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సి.హెచ్ మాధవి, బికేఎంయు మండల కార్యదర్శి మహాలక్ష్మి, రైతు సంఘం మండల కార్యదర్శి మాచర్ల కనకయ్య, అధ్యక్షులు ఉప్పల కొమురయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, ఇస్తారి, బొందయ్య, పి ఆండాలు, నర్సమ్మ, జయమ్మ, ఆర్టీసీ కార్మికులు భాస్కర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

- జెకేఏ ఇండియా చీఫ్ షిహాన్ ఆనంద్ రత్న
- అతి పిన్ని వయస్సులోనే ఇంటర్నేషనల్ జపాన్ షోడాన్ బ్లాక్ బెల్ట్ సాధించిన గుగులోత్ నరిసింహ నాయక్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28) : కరాటేలో విద్యార్థుల నిత్య సాధనతో పాటు మంచి ప్రోత్సహం ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా చీఫ్ షిహాన్ ఆనంద్ రత్న, తెలంగాణ చీఫ్ రాపోలు సుదర్శన్, దయానంద్ కుమార్‌లు అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ హంబో డోజో హైదరాబాద్ ఖానాపూర్‌లో ఇంటర్నెషనల్ బ్లాక్ బెల్ట్ ఎగ్జామ్ శుక్రవారం ఇండియా చీఫ్ షిహాన్ ఆనంద్ రత్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ మేరకు ఆనంద్ రత్నతో పాటు తెలంగాణ చీఫ్ రాపోలు సుదర్శన్, దయానంద్ కుమార్‌లు పాల్గొని విజేతలకు బెల్ట్‌లతో పాటు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్పోర్ట్స్ కరాటే అకాడమీ జిల్లా చీప్ గుగులోత్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో పి. శ్రీని వాస్, ఎం.సాయి కిరణ్, గుగులోత్ నరిసింహ నాయక్‌లు పాల్గొని విజయం సాధించారు. జిల్లా నుండి మొట్టమొదటి సారిగా ఇంటర్నేషనల్ జపాన్ కరాటే అసోసియేషన్ షోడాన్ బ్లాక్ బెల్ట్ సాధించిన 12 సంవత్సరాల అతి పిన్న వయస్సులో జిల్లా చీఫ్ గుగులోత్ గోవింద్ నాయక్ కుమారుడు గుగులోత్ నరసింహ నాయక్ విజేతగా నిలవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు తము ఎంచుకున్న రంగంలో నిత్య సాధన చేసినప్పుడే విజయాలు సొంతమైతాయని గుర్తు చేశారు. 2025 జనవరిలో గచ్చిబౌలిలో జరుగు జేకెఎ ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొనే లక్ష్యంతో నరసింహ నాయక్ కఠోర శిక్షణ పొందుతున్నట్లు మాస్టర్ గోవింద్ నాయక్ తెలిపారు. కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులో ఆత్మవిశ్వాసనం పెంపొంతుందని అన్నారు.



# చట్టాన్ని గౌరవించాలి లేదంటే నేరస్థులమవుతాము

- దేశం, మతం అని ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలా..?
- మాజీ సీఎం జగన్ పై కేసు నమోదు చేయాలి
- టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు28) : శాసనాలు, చట్టాలను తయారు చేసే వారు ఆ చట్టాలను గౌరవించకపోతే నేరస్థులు అవుతారని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యమతస్థులు తిరుమలలోని వెంకటే శ్వర స్వామి దర్శనం కోసం వస్తే వారి నుండి డిక్లరేషన్‌పై సంతకం తీసుకునే ఆనవాయితీ ఉందన్నారు. మాజీ రాష్ట్రపతి అదబ్దుల్ కలాం, సోనియాగాంధీ వంటి వారు కూడా డిక్లరేషన్‌పై సంతకాలు చేసి ఆ భగవంతుడిని దర్శించుకున్నారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అదికారంలో ఉన్నప్పుడు అలాంటి విషయాలను పక్కన పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరించారిని మండి పడ్డారు. దేవుడి దర్శనం కావాలనుకున్నప్పుడు అక్కడి సాంప్రదాయాలు, పద్దతులను గౌరవించి పాటించాలని తెలపారు. కాని స్వామి వారి దర్శనానికి వస్తాను కాని డిక్లరేషన్‌పై సంతకాలు చేయడానికి సిద్దంగా లేనని జగన్ చేసిన వ్యాఖ్యలు సనాతన ధర్మాన్ని కించపరచడమేనని అన్నారు. దీనికి తోడు ఇదేం దేశం, ఇదేం మతం అని ఆయన సంబోదించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. హిందు మతం అన్ని మతాలను గౌరవిస్తుందని, అన్యమతాలను గౌరవించే సాంప్రదాయం ఉన్నందుకే నువ్వు ఈ దేశంలో ఉన్నావని హితవు పలికారు. మన దేశంలో ఉంటూ ఇదేం దేశం, ఇదే మతం అన్న మొదటి వ్యక్తి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

వైఎస్ జగన్ అని అన్నారు. వెంటనే అతని వ్యాఖ్యల పట్ల కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వైకానస ముని గోపాలకృష్ణుడికి గొప్ప భక్తుడని అన్నారు. అతని పేరుపైనే వైకానస ఆగమ శాస్త్రం ప్రకారం తిరుమలలో పూజలు జరుగుతా యన్నారు. అంతేకాని అప్పటి రాజుల కాలంలో పరపతి ఉన్న పెద్ద పెద్ద అళ్వార్‌లు, మునులు అలా కాదు పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు చేయాలని ఎవ్వరిపై ఒత్తిడి తేలేదని గుర్తు చేశారు. జూదం, దొంగతనం, స్త్రీ సాంగత్యం, వేటాడటం, ఓర్వలేని తనం వంటి సప్త వ్యసనాలకు దూరంగా ఉన్న వారినే అర్చకులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమిస్తుందన్నారు.

టిటిడి విషయంలో బోర్డు మెంబరుగా ఉండాలన్నా అతనికి దైవం పట్ల ఎనలేని భక్తి, భావం కలిగి ఉండాలన్నారు. జగన్ సీఎం గా ఉన్న సమయంలో ఇలాంటి పద్ధతుల ను లెక్కన పెట్టలేదని మండి పడ్డారు. టిటిడిలో దళితులకు అన్యాయం జరుగుతుందనడం శోచనీయమన్నారు. టిటిడి ఉన్నత స్థాయి ఉద్యోగులుగా జెఈవో, ఈవో, ఓఎస్డిగా దళితులు పనిచేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. అంటరాని తనం నిర్మూలనకు చంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేశారన్నారు. జగన్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు.


# చట్టాన్ని గౌరవించాలి లేదంటే నేరస్థులమవుతాము


## దేశ స్వాతంత్ర ఉద్యమానికి వీరుడు షహీద్ భగత్ సింగ్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):బ్రిటిష్ గుండెల్లో వణుకు పుట్టించి, దేశ స్వతంత్ర ఉద్యమానికి వీరుడుగా షహీద్ భగత్ సింగ్ నిలిచాడని శ్రీరామ కాలనీ యువకులు అన్నారు. భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో దామోదర్ సచిన్ సోనీ, అప్పం కృష్ణ, సురేష్, నాగార్జున, శాంత్ కుమార్, వెంకటేష్, కిట్టు ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి, యువకులతో కలిసి భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. యువత భగత్ సింగ్ అడుగుజా డల్లో నడవాలని అన్నారు. దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించిన మొదటి విప్లవకారుడు భగత్ సింగ్ అని అన్నారు. 23 ఏళ్ల అతి చిన్న వయసు లోని దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన వీరుడు భగత్ సింగ్ అని గుర్తు చేశారు. భగత్ సింగ్ మరణానంతరం వలస పాలనకు వ్యతిరేకంగా భారత




స్వతంత్ర పోరాటంలో జాతీయ హీరోగా నిలిచి షహీద్ భగత్ సింగ్ గా పేరుగాం చారన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ ను యువత ఆదర్శం గా తీసుకోని దేశ ధర్మం కోసం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటి విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు శామిర్పేట్‌లో రాష్ట్ర స్థాయి రెవెన్యూ సదస్సు

- రెవెన్యూ సదస్సుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి
- అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః
రాష్ట్రస్థాయి రెవెన్యూ సదస్సుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి రెవెన్యూ సదస్సు నిర్వహాణ ఏర్పాట్లను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు డి. విజయేందర్ రెడ్డి పరిశీలించి జిల్లా యంత్రాగానికి తగు సూచనలు, సలహాలు చేశారు. శామీర్ పేటలోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రెవెన్యూ సదస్సుకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టరు ఆదేశించారు. రాష్ట్రంలోని రెవెన్యూ అంశాల పై అన్ని జిల్లాల రెవెన్యూ సిబ్బందితో తహసీల్దార్ల స్థాయి వరకు మంత్రి సమావేశము కానున్నారని అందుకు అవసరమైన ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆర్ ఐఈ లకు సూచంచిన విధంగా వారికి కేటాయించిన జిల్లా సిబ్బందిని దగ్గరుండి వారి హాజరు, సీటింగ్ ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. ఏర్పాట్లలో ఏలాంట లోపాలు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు.





# మున్సిపల్ కార్యాలయంలో సఫాయి కర్మచారి కార్యక్రమం



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః మణికొండ మున్సిపల్‌లోని స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో సఫాయి కర్మచారి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఎఈఈ. సంజయ్, టిపిఓ సంతోష్ సింగ్, ఈఈ. సంపత్, జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

- నిందితుడు నుంచి 176 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):జిల్లా మధ్య నిషేధ మరియు అబ్కారీ అధికారి కే. విజయభాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శనివారం వికారాబాద్‌లోని రైల్వే హాస్పిటల్ పరిసర ప్రాంతంలో ఎండు గంజాయి అమ్ముతున్నారనే విశ్వసనీయమైన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, మరియు ఎక్సైజ్ స్టేషన్ వికారాబాద్ బృందాలు దాడులు నిర్వహించారు.ఈ దాడులలో కర్ణాటక రాష్ట్రం వాడి తాలూకాకు చెందిన ఎండి. వజీద్ వ్యక్తి దగ్గర సోదాలు నిర్వహించగ 176 గ్రాముల ఎండు గంజాయి లభించింది.తదుపరి ఇట్టి వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సీఐ కే. శ్రీనివాస్, వికారాబాద్ సీఐ రాఘువీణ తెలిపారు.ఈ దాడులలో ఎస్సైలు బి.ప్రేమ్ కుమార్ రెడ్డి,బి. శ్రీనివాస్, సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి,హనుమంతు, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం: పట్టించుకోని అధికారులు



మిషన్ భగీరథ వాల్ నుంచి లీక్ అవుతున్న నీరు



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)ః దోమ మండల కేంద్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. అసలే వర్షాకాలం, దానికి తోడు వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పారిశుధ్యం పట్ల చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవు తున్నాయని పలువురు వాపోతున్నారు.నిత్యం మండల కేంద్రంలో అధికా రులు సంచరిస్తున్న ఈ సమస్యలు వారికి కనబడడం లేవా అంటూ పలువురు ప్రశ్నిస్తు న్నారు. దోమ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో మిషన్ భగీరథ నీటి గేట్ వాల్వ్ ఏర్పా టు చేయగా అక్కడ నీరు లీక్ అవుతూ కలుషితం అవుతున్న ఎవరూ పట్టించుకో వడం లేదని,దానికి తోడు పాఠశాల ప్రహారి గోడకి చెత్తాచెదారం వేస్తుండడంతో దోమల బెడద ఎక్కువై రోగాల భారిన పడుతున్నామని పలువురు వాపోతున్నారు కావున అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్, ఎస్పి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః
అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా రవాణ శాఖ అధికారి వెంకట్ రెడ్డి, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా పోలీసు, రవాణ శాఖ అధికారులు పోస్టర్ విడుదల చేశారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవం కార్యక్రమాల జాబితా, సీనియర్ సిటిజెన్ మెయింటెనెన్స్, ఆర్డిఓ ట్రిబనల్ విధివిధానాలు, జిల్లా కలెక్టర్ అప్పి లేట్ ట్రిబ్యునల్ కు సంబంధించిన సమాచారం పోస్టర్‌లో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. కార్యక్రమంలో వికారాబాద్, తాండూర్ డిఎస్పిలు శ్రీనివాస్ రెడ్డి, బాలక్రిష్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పర్చే విధంగా

# ఉపాధ్యాయ బృంధం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

**- చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



విద్యార్థులతో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 28) : విద్యార్థులలో విద్యా మెరుగు పర్చేవిధంగా ఉపాధ్యాయ బృంధం నిరంతరం కృషి చేయాలని, దానికి కావాల్సిన సహకారం మున్సిపాలిటీ నుండి ఎప్పుడు ఉంటుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం మున్సిపాలిటీ చైర్మన్ కొండల్ రెడ్డి సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని, పాఠశాలలోని మౌలిక సదుపాయాలను పరిశీలించి విద్యా భోదన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వాటర్ సమస్య ఉన్నట్లు చైర్మన్ దృష్టికి తీసుక రావడంతో వారం రోజులలో సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు



చెప్పిన పాఠ్యాంశాల పట్ల శ్రద్ధ పెట్టి క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు చదువులో వెనుక బడిన విద్యా ర్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, పాఠశాలల అవసరమైన మౌలిక సమస్యల పరిష్కారానికి కౌన్సిల్ ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండబ్లుస్ ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు రవి, సత్యనారాయణ, రమేష్, కృష్ణ, రాంరెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, చెప్పుల పంపిణీ





దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)ః దోమ మండల పరిధిలోని అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దిర్సంపల్లి తండా(ఐలాబాద్ తండా) లో శనివారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల అభివృద్ధి అధికారి మహేష్ బాబు చేతుల మీదుగా కిట్స్ (బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మహేష్ బాబుమాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు విద్యాభివృద్ధికి తమ వంతుగా సేవా చేయడం చాలా సంతోషమన్నారు. తండాలను ఎంచుకుని సేవచేయడం పెద కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కిట్స్ (బ్యాగులు, మ్యట్లు, చెప్పులు) పంపిణీ చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోమలింగం, అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, రమేష్ గౌడ్,సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,గుముడల్ రాంచందర్ రెడ్డి, ఎమ్మార్పి శ్రీశైలం, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఎక్కడకు వెళ్ళినా మంచి గుర్తింపు పొందాలి

**● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్**



ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న ఆంజనేయులు


కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః

ఉపాధ్యాయులకు ఎక్కడకు వెళ్ళినా గుర్తింపు, గౌరవం లబిస్తుందని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు ఆన్నారు. శనివారం కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలోని ప్రభుత్వ మాడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మరియు ఉపాధ్యాయులు బదిలీ కాగ వారికీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తిలో బదిలీలు అనేవి సర్వసాధరణమని, విద్యార్థుల సర్వతోముఖాబివృద్ధికి కృషిచేసిన ఉపాధ్యాయు లను విద్యార్థులు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. భవిష్యత్తులో సైతం బదిలీ అయిన ఉపాధ్యాయులు మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ప్రిన్సిపాల్ గా భాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిబా, పీఈటీ కృష్ణారెడ్డి, గ్రామస్తులు చంద్రయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి సబ్సిడీ పత్రాలను అందజేత

**● పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి**

**● సైన్స్ లాబ్‌కు శంకుస్థాపన**



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)ః దోమ మండలపరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో బాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఐదు వందల సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్లు పొందుతున్న దోమ మండలంలోని పలు గ్రామాల లబ్దిదారులకు డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి దిర్సంపల్లిలో గుర్తింపు పత్రాలు అందజేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 27 లక్షల వ్యయంతో చేపట్టనున్న సైన్స్ ల్యాబ్, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, నాయకులు శేషారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, రమేష్ గౌడ్,బంగ్లా యాదయ్య గౌడ్,రాంచంద్రారెడ్డి, రాములు గౌడ్,సత్యయ్య గౌడ్, యాధవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, అఖిల్, శాంత్ కుమార్,మొగులయ్య గౌడ్, జాఫర్, మేకల బాబు,ఎంపిడిఓ మహేష్ బాబు, స్థానిక నాయకులు,వివిధ శాఖల అధికారులు,రైతులు, ప్రజలు పాల్గొన్నారు.




# ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

## తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



ఓటరు నమోదు కరపత్రాలను విడుదల చేస్తున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 28): 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఓటరు జాబితాలో సవరణ, మార్పులు, చేర్పుల కోసం బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. గ్రామాల్లో చనిపోయిన ఓటర్లను గుర్తించి తొలగించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమానంతో భార్యపై కత్తితో దాడి

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 28): అనుమానంతో భార్యపై భర్త కత్తితో దాడి చేసిన సంఘటన కొడంగల్ మండలంలో జరిగింది. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు రుద్రారం గ్రామానికి చెందిన శాంతప్ప, విజయలక్ష్మి భార్యాభర్తలు. వీరికి 2015లో వివాహం జరగగా ఓ కుమారుడు, కూతురు ఉన్నారు. గత కొన్ని రోజులుగా అనుమానంతో భర్త శాంతప్ప గొడవ పడుతుండగా ఈ నెల 26న భార్యపై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన భార్య విజయలక్ష్మిని చికిత్స నిమిత్తం తాండూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శాంతప్పను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.


# మున్సిపల్ పారిశుద్ధ్య సేవకులకు హెల్త్ క్యాంప్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)ః వికారాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా అనునిత్యం శ్రమిస్తున్న పారిశుద్ధ్య సేవకులు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. చైర్ పర్సన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య సేవకులకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహమ్మద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్ఐ ఏసు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్‌కి సన్మానం

## వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్




కిషన్ నాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)ః వికారాబాద్ జిల్లాకు నూతనంగా నియామికులైన డిసిసిబిడడైరెక్టర్ కిషన్ నాయక్‌ని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ చాంబర్లో శాలువా పూలమాలతో సన్మానించారు. సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... శివరెడ్డిపేట పిఎసిఎస్ చైర్మన్‌గా కిషన్ నాయక్ గారు రైతుల పట్ల చేసిన సేవలు అమోఘమని, ఎంతోమంది అర్హులైన రైతులకు రుణాలు ఇప్పించి రైతుల ఎదుగుదలకు సహకరించారని అన్నారు. అలాగే కిషన్ నాయక్ చైర్మన్‌గా ఉన్న సమయంలోనే వికారాబాద్ పట్టణంలో పిఎసిఎస్ బిల్డింగ్ నిర్మించి అద్దెల రూపంలో పిఎసిఎస్‌కు అదనపు ఆదాయం వచ్చేలా చేయగలిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, నాయకులు మాలే లక్ష్మణ్ గుప్తా, సామ ప్రభాకర్ రెడ్డి, జగన్, దీపు, రాకేష్, సందీప్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలకొండ వైకుంఠధామం ప్రారంభానికి ముందే పగుళ్ళు..!

▶▶ పగుళ్ళతో కూలిపడేలా మారిన కంపోస్ట్‌యార్డ్ గోడలు, వైకుంఠధామ దహన వేదికలు ▶▶ ప్రభుత్వ నిధులు లక్షల రూపాయలు వెచ్చించిన నిర్మాణాలకు పగుళ్ళు పట్ల స్థానికుల అసహనం ▶▶ బాధ్యులైన అధికారులు, అప్పటి ప్రజాప్రతినిధులు, నిర్మాణ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : మాజీ సర్పంచ్ గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28):మాడ్గుల మండలం కలకొండ గ్రామపంచాయతిలో గత నాలుగేండ్ల కిందట నిర్మించిన కంపోస్ట్‌యార్డ్, వైకుంఠదామ గోడలు, దహనవేదికలకు పగుళ్ళు ఏర్పడి అధికారుల ఉదాసీనత, నిర్మాణ కాంట్రాక్టర్ లోపాయికారితనాన్ని ఎత్తిచూపుతున్నాయి. మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం నిధులతో నిర్మించిన కంపోస్ట్‌యార్డ్ గోడలు పలుచోట్ల పగుళ్ళు ఏర్పడగా వైకుంఠదామంలోని దహన వేదికల కింది భాగం పలుచోట్ల పగుళ్ళు ఏర్పడి కూలిపడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిర్మించిన కొద్దినెలలకే ఈ నిర్మాణాలు దెబ్బతినగా అప్పటి గ్రామపంచాయతి పాలకవర్గం మొక్రంమట్టితో పాటు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినప్పటికి ప్రజా అవసరాల కొరకు నిర్మించిన శాశ్వత కట్టడాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని, లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మాణాలు కనీసం ప్రారంభానికి సైతం నోచుకోకుండానే పగుళ్ళతో దర్శనమియ్యడం వెనుక అధికారులు, కాంట్రాక్టర్ లోపాయికారి ఒప్పందమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కంపోస్ట్ యార్డ్, వైకుంఠదామాన్ని గతంలో జిల్లా, డివిజనల్, మండల స్థాయి అధికారులు సందర్శించినప్పటికి గోడలు, వైకుంఠదా మ దహన వేదికలు దెబ్బతినడాన్ని గుర్తించలేకపోవడం ఆశ్చర్యంగా వుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధితశాఖల అధికారులు స్పందించి పగుళ్ళు ఏర్పడి దెబ్బతిన్న వైకుంఠదామ, కంపోస్ట్‌యార్డ్ నిర్మాణాలకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.





## బాధ్యులైన అధికారులు, నిర్మాణ కాంట్రాక్టర్‌పై కఠినచర్యలు చేపట్టాలి

**గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి - మాజీ సర్పంచ్, కలకొండ**

కలకొండ గ్రామస్థుల సౌకర్యార్థం లక్షల రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన కంపోస్ట్‌యార్డ్ గోడలు, వైకుంఠదామం దహన వేదిక బేస్ భాగం పగుళ్ళు ఏర్పడి కూలిపడేందుకు సిద్ధంగా మారాయి. నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, పర్యవేక్షించాల్సిన అధికారులు ఉదాసీనతగా వ్యవహరించడం వల్లనే కనీసం ప్రారంభమైన కాకముందే ఆయా నిర్మాణాలు దెబ్బతిన్నాయి. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నాసిరకం నిర్మాణాలతో ప్రజాధనాన్ని దుర్వినీయోగం చేసినవారిపై కఠిన చర్యలు చేపట్టాలి.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు...

**పట్టా భూమి పేరుతో ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తాసిల్దార్ గౌతమ్ కుమార్**



మొయినాబాద్ మేజర్ న్యూస్ :కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని తెలుసుకున్న రెవెన్యూ అధికారులు శనివారం అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు కబ్జాకు గురైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని మండల తాసిల్దార్ గౌతమ్ కుమార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ లిప్రభుత్వ భూములు కబ్జా చేసిన వ్యక్తులపై పీడియాట్ కేసు పెట్టి జైలుకు పంపిస్తామని తహసీల్దార్ హెచ్చరించారు

కనకమామిడి రెవెన్యూ పరిధిలో గల సుమారు 30 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 510/%ా% విస్తీర్ణం (5) ఎకరాల భూమిని రాత్రికి రాత్రే కబ్జా చేసి, ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ (ప్రీ కాస్ట్ వాల్ ను) నిర్మించి అందులో గదులు నిర్మిస్తున్నారని స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారం నిన్న మండల గిర్దవర్ సుజిత్ రెడ్డి, సర్వేయర్ బి.జలజ లను విచారణ చేసి వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆదేశించడం జరిగిందన్నారు రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి ప్రక్కన ఉన్న 261 పట్టా భూమి పేరు చెప్పి ప్రభుత్వ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కబ్జా చేసి చుట్టూ ఫెన్సింగ్ వేసి, గదులు నిర్మించారని,లే అవుట్ వేసి ప్లాట్స్ గా అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని నిర్ధారించుకున్న రెవెన్యూ సిబ్బంది గుర్తించారని తెలిపారు తను సంఘటనా స్థలానికి చేరుకొని ప్రభుత్వ భూమికి



వేసిన అక్రమ నిర్మాణాలు ప్రీ కాస్ట్ ఫెన్సింగ్ ను, గదులను జేసీబీ సహాయంతో కూల్చివేశారు. అనంతరం ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు.బాధ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తహసీల్దార్ గౌతమ్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ సుజీత్ రెడ్డి సర్వేర్ జలజ, రెవెన్యూ సిబ్బంది భాస్కర్, భరత్, మహేష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# రావినారాయణ రెడ్డి నగర్‌లో ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు




అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-28) : అబ్దుల్లాపూర్‌మెట్, మండలం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కుంట్లూర్‌లోని రావినారాయణ రెడ్డి నగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవవీరుడు సర్ధార్ భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానిని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి నాయకులతో కలిసి భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు చదవాలన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం పై భగత్‌సింగ్ ఆయన సహచర స్నేహితులు చేసిన విప్లవ పోరాటం తెలుసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు నేటి యువత ఉద్యమించాలని, దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లోనే ఉందన్నారు. మతోన్మాద పార్టీలు తమ రాజకీయలబ్ధి కోసం దేశ సమగ్రతను, లౌకికవాదాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నాయన్నారు. స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి ఎంతో మంది తమ ప్రాణాలను తృణ ప్రాయంగా వదిలేశారన్నారు. యువత మత్తు పానీయాల వైపు చూడకూండ విద్యా ఉపాధి రంగాల్లో ముందుండి భగత్‌సింగ్ ఆశయ బాటలో పయనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ వినోద్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి సంజీవ్, గణేష్, నాగరాజు, వీరేష్, నరేష్, శంకర్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 4 కిలోలకు పైగా విదేశీ బంగారం పట్టివేత

▶▶ రాయికల్ టోల్‌ప్లాజా వద్ద ఘటన ▶▶ ముగ్గురు నిందితుల రిమాండ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు28): నాలుగు కిలోలకు పైగా ఉన్న విదేశీ బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తూ తరలిస్తుండగా డైరక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు పట్టకున్నారు. శుక్రవారం ముగ్గురు వ్యక్తులు కోయంబత్తూరు నుండి హైదరాబాద్‌కు కారులో విదేశీ బంగారాన్ని తరలిస్తున్నారనే సమాచారం డిఆర్ఐ విభాగానికి అందింది. దీంతో అప్రమత్తమైన అధికారులు శుక్రవారం రాత్రి రాయికల్ టోల్‌ప్లాజా వద్ద అనుమానంగా ఉన్న ఎర్ర రంగు బ్రీజా కారును తనిఖీ చేశారు. కారులో స్టీరింగ్ వీల్, హ్యాండ్ బ్రేక్ కింద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలంలో 4778 గ్రాముల బరువు కలిగిన 18 మేలిమి బంగారు కడ్డీలను అధికారులు గుర్తించి స్వాదీనం చేసుకున్నారు. పట్టుకున్న బంగారం విలువ 3 కోట్ల 71 లక్షల 25 వేల అరవై రూపాయల విలువ ఉంటుందని డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ విభాగం తెలిపింది. ముగ్గురు నిందుతులపై కస్టమ్స్ చట్టం కింద కేసు నమోదు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాన్ని పెంపొందించాలి

★సిద్దాల బీరప్ప లార్డ్స్ సంస్థ లా పాఠశాల చైర్మన్




బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 28):భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప అన్నారు. లార్డ్స్ పాఠశాలలో శనివారం నాడు భారత్ వికసీత్ పరిషత్ బృంద గాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వికసిత్ పరిషత్ ఆధ్వర్యంలో దేశభక్తి బృంద గానాల స్పర్ధ వికసించాలని ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను దేశభక్తిని ఆయా విలువలను విద్యార్థులలో పెంపొందించడం ముఖ్యదేయంగా పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత వికసీత్ పరిషత్ సంచాలకులు రామకృష్ణ,ఈ అభ్యాస అకాడమీ సీఈవో డాక్టర్ పణీ పవన్, లార్డ్స్ డి ఎన్ బి. సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, భానూరు శ్రీనివాసరెడ్డి, ఇన్చార్జి రేఖా సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బృంద గానం ఆలపించి అందర్నీ ఆకట్టుకున్న విద్యార్థులు లార్డ్స్ యాజమాన్యం సత్కరించి అభినందించారు.

## తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఉపాధ్యాయులకు అవార్డు తో సన్మానం




బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 28):తెలంగాణ రికగ్నైజేషన్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ట్రస్మా రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవార్డులు సన్మానం అందజేశారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు ట్రస్మా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందించడంలో రంగారెడ్డి జిల్లా ట్రస్మా చైర్మన్ సిద్ధాల బీరప్ప కార్యదర్శి ఎం ఐ గుల్షనీ ట్రెజరర్ మల్లెల శ్రీనివాసరెడ్డి తోపాటు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండ రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను శాలువలతో సత్కరించి మెమేంటో తో ఘనంగా సత్కరించారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు రావడం చాలా గొప్ప గర్వకారణంగా ఉందని ఎంతోమంది ఉపాధ్యాయులు ఆనందంతో ఉబ్బిత అయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ... బావి భారత పౌరులను అత్యుత్తమ భవిష్యత్తును విద్యార్థులకు ఇవ్వాలని ఉపాధ్యాయులు పడే తపనకు కృషికి గుర్తింపుగా ఈనాడు మా ప్రైవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులతో సత్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాసరెడ్డి ప్రైవేట్ పాఠశాలలు కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు తీర్మానాలు



కీసర,మేజర్ న్యూస్:దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అవసరమైన నిధులను కేటాయిస్తున్నట్లు చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షత సాదారణ సమావేశం జరిగింది. సమావేశంలో చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... దమ్మాయిగూడ ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ప్రభుత పాఠశాలల వద్ద ఇంకుడు గుంతల ఏర్పాటు చేయుటకు రెండు లక్షలు, పార్కు ఫెన్సింగ్ వేయుటకు మూడు లక్షలు, హెచ్.ఏ.సి.ఏ సంస్థ నుండి పారిశుద్ధ సామాగ్రి కొనుగోలు చేయుటకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 457000/-, పారిశుద్ధ సిబ్బందికి సబ్బులు, నూనే మరియు బెల్లం,యాప్రాను గ్లౌసులు ఇచ్చుటకు ఆరు నెలలకు గాను రూ 5లక్షలు, ట్రాక్టర్లు, ఆటోలు తొమ్మిది నెలకు గాను రిపేరు నిమితము మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 4లక్షలు, దమ్మాయిగూడ పోచమ్మ గుడికి వెళ్ళు దారి సిసి రోడ్డు వేయుటకు 35లక్షలు, దమ్మాయిగూడ ప్రగతి నగర్ నుండి ఐ కామ్ కంపేని -నాగారం మెయిన్ రోడ్డు వరకు బి.టి రోడ్డు వేయుటకు నలభై లక్షలతో పలు మొత్తంగా అభివృద్ధి పనులు చేయుటకు 93లక్షల 57వేలతో మున్సిపల్ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పలు తీర్మానాలు చేయడం జరిగింగిందని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి, డిప్యూటీ ఇ.ఇ చిరంజీవులు, మేనేజర్ ఎ.వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత, కొత్త హేమలత, మంగల్ పురి వెంకటేష్, కొత్తసురేఖ, వరగంటి వెంకటేష్, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, ముప్ప శ్రీలత, పాండాల అనురాధ, వసుపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహరెడ్డి, రామారం శ్రీహరి గౌడ్,కో ఆప్షన్ సభ్యులు,వడియాల రజిని,వహిదా బేగం ,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖో– ఖో గేమ్‌లో ప్రథమ బహుమతి సాధించిన మోత్కూర్ ఉన్నత పాఠశాల బాలికలు



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)៖ కులక్చర్ల మండలం బండ వీల్కిచర్ల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన ఖో – ఖో జోనల్ గేమ్స్ అండర్ 14 బాలికల విభాగంలోదోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూరు బాలికలు మొదటి బహుమతిని సాధించారు. వీరు నాలుగు టీములపై పోరాడి చివరి సమయంలో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ఈ నలుగురు అమ్మాయిలు జిల్లా స్థాయి గేమ్స్ కి ఎన్నికయ్యారు. ఎన్నికైన అమ్మాయిల పేర్లు పి.ప్రసన్న, డి. అర్చన,ఎస్. గౌతమి ఎం. పావని. ఈ గెలుపుకు కారణమైన , మాకు సహకరించిన మా పాఠశాల బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వర్ వారి ఉపాధ్యాయ బృందం బాలికలకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.రాష్ట్రస్థాయి గేమ్స్‌కి ఎన్నిక కావాలని సూచించారు.

# ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి




భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న ఆర్ఎస్‌యు నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 23):
రెవల్యూషనరీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భీమారాజు ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. శనివారం కొడంగల్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా, వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా భీమారాజు మాట్లాడుతూ నిరంతర పోరాట స్ఫూర్తి, స్వాతంత్ర్య సమరానికి, విప్లవాత్మక మార్పుకు చిహ్నం భగత్‌సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యు నాయకులు బందెప్ప, రవి, ఆంజనేయులు, మహేశ్, రాజు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్‌లను సద్వినియోగం చేసుకొండి

## ● రంగారెడ్డి రీజియన్ ఏటీఎం రవీందర్



పరిగి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)៖ వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, చేవెళ్ల, తాండూర్, పరిగి, కొడంగల్, ప్రాంతాలలోని వ్యాపారస్తులు, చిరు వ్యాపారులు వినియోగదారులు టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీసులు సద్వినియో గం చేసుకోవాలని రంగారెడ్డి రీజియన్ ఏటీఎం రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో మండల నుండి గ్రామాలకు విస్తరించినట్లు పేర్కోన్నారు. ఈ సర్వీస్ ద్వారా మీ యొక్క వస్తువులు (పార్సెల్స్) చాలా వేగంగా, భద్రంగా, మీకు చేరువగా చాలా తక్కువ ఖర్చుతో అందజేస్తామని తెలియజేశారు. మరింత సమాచారం కోసం వికారాబాద్ జిల్లాలోని మార్కెటింగ్ లీడర్స్ మరియు కౌంటర్ ఏజెంట్స్ ని సంప్రదించాలని కోరారు.

వికారాబాద్ డిపో ఇంచార్జ్ వసంత్ గౌడ్ (9154298740)

**వికారాబాద్ డిపో పరిధిలోని కౌంటర్లు మరియు ఫోన్ నంబర్స్:**

వికారాబాద్ - 9100670080
చేవెళ్ల - 9177567300
శంకరపల్లి - 9133677980
తొరమామిడి - 91609994758

తాండూర్ డిపో ఇంచార్జ్ చంద్రయ్య (9154298739)

**తాండూర్ డిపో పరిధిలోని కౌంటర్ వివరాలు:**

తాండూర్ - 8247779187
కొడంగల్ - 9441305836
సెడం (కర్నాటక రాష్ట్రం)- 9972043624
బంటారం - 9177714739
కోటపల్లి - 8179230999
కోహిర్ - 9959106266
కుంచారం (ఐఖ)- 9742247252

పరిగి డిపో ఇంచార్జ్ విశ్వనాథ్ గౌడ్ (9154298738)

**పరిగి డిపో పరిధిలోని కౌంటర్ వివరాలు**

పరిగి - 9162513332
గడిసింగపూర్ - 6360095032
తుంకిమెట్ల - 7993078408
బొంరాస్ పేట్ - 9493081607




దాదాపూర్ - 6303000638
కుల్కచర్ల - 6304565388
దేశాయిపల్లి - 9494883889
మన్నెగూడ - 9666857587
దోమ - 9948415601,
మొయినాబాద్ - 9100101165
గుర్మిట్కాల్ (కర్ణాటక రాష్ట్రం) - 9886227343
యాద్గిర్ (కర్ణాటక రాష్ట్రం) - 7204931246
గుల్బర్గా (కలబురగి -కర్ణాటక రాష్ట్రం) - 7019782937

రంగారెడ్డి రీజియన్ పరిధిలో ఆర్టీసీ లాజిస్టిక్ ఏజెంట్‌గా పనిచేయడానికి ఆసక్తి ఉన్నవారు రంగారెడ్డి రీజియన్ ఏజెంట్ డెవలప్మెంట్ ఇంచార్జ్ భానుప్రసాద్ - 9154298733ని సంప్రదించాలని సూచించారు. ఇవే సర్వీసులు కాకుండా త్వరలో హోమ్ డెలివరీ మరియు పిక్ అప్ సర్వీసులు కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# జుంటుపల్లి రామస్వామి సేవలో డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)៖ మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామ దట్టమైన అడవి ప్రాంతంలో ఎత్తైన కొండలు పక్కనే గలగలపారే సెలయేర్లు అటు పక్కన జుంటుపల్లి, ప్రాజెక్ట్ అహ్లాదకరమైన పచ్చని పకృతి పంట పొలాలు ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన శ్రీసీతారామ చంద్ర స్వామి దేవాలయంలో అన్నదానం తాండూరు మాజీ ఎంపీపీ అనిత డిసిసిబి వైస్ రవీందర్ గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు, అనంతరం ఆలయ ప్రధానార్చకులు వదిరాజ్ జోషి, వేదమంత్రోచ్చారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసిన అనంతరం అలయ చైర్మన్ హన్మంత్ రావు అన్నదానం నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ సంగెం కలాన్ రవీందర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.

ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కిషన్ రావు, జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,కోస్గి వెంకటేష్, భీములు, నారాయణరెడ్డి ప్రకాష్ గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లిలో రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుకు సర్వే

## సర్వేను పరిశీలించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 28): వినియోగదారులను సౌర విద్యుత్ వినియోగం వైపు ప్రోత్సహించి, మాములు కరెంట్ వినియోగాన్ని తగ్గించి విద్యుత్ భారం నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. శనివారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు అనిల్, ఆనంద్, సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్ సర్వే గురించి అధికారులతో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 153 కుటుంబాలను సర్వే చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సంజీ వరెడ్డి, ఏడీఈ నవీన్‌కుమార్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు : ఆకుల సతీష్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నందు సర్వే నెంబర్ 58 నుండి 226 వరకు వక్ఫ్ బోర్డు ఉత్తర్వులు అంటూ దాదాపు 168 ప్రతి సర్వే నెంబర్లలో 41 గుంటల చొప్పున నిషేధిత జాబితాలో పెట్టడం చట్ట విరుద్ధమంటూ, వక్ఫ్ బోర్డు గెజిట్ నోటిఫికేషన్ లేకుండా, మొత్తం సర్వే నెంబర్లు ఎన్ని? వాటి విస్తీర్ణం ఎంత? కనీసం రెవెన్యూ అధికారుల నుండి సరైన సమాచారం లేకుండా వక్ఫ్ బోర్డ్, రిజిస్టర్ వచ్చిన ఉత్తర్వులంటూ 172 ఎకరాల నందు అమ్మకాలు/ కొనుగోలు నిషేధించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆకుల సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం తక్షణమే నిషేధిత జాబితాలోని దాదాపు 168 సర్వే నెంబర్లలోని ప్రవేటు భూములను నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలని ఎస్ ఆర్ ఓ కుత్బుల్లాపూర్ సురేందర్ ను కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. అలాగే కుత్బుల్లాపూర్ డిప్యూటీ ఎమ్మార్వోకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండల్ పరిధిలో వక్ఫ్ బోర్డ్ ఉత్తర్వులు ప్రకారం ఆఫీస్ ఆఫ్ ది కమిషనర్ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ తెలంగాణ, ఇతరుల ప్రకారం స్థానిక కుత్బుల్లాపూర్ ఎస్ ఆర్ ఓ సర్వే నెంబర్ 58 నుంచి 226 వరకు ప్రతి సర్వే నెంబర్లు 41 గుంటలు చొప్పున నిషేదిత జాబితాలో పెట్టడం వల్ల ఈరోజు 168 సర్వే నెంబర్లలో ఎలాంటి రిజిస్ట్రేషన్లు కాకుండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంతేకాకుండా వక్ఫ్ బోర్డు ఉత్తర్వుల ప్రకారం వారికి 5.14 ఎకరాలు మాత్రమే కనిపిస్తుందని, అంతేకాకుండా రెవెన్యూ రికార్డుల ప్రకారం కుత్బుల్లాపూర్ మండలంలో 34 ప్రదేశాల్లో 41 ఎకరాలు ఉన్నట్టుగా స్పష్టమవుతుందన్నారు. వక్ఫ్ బోర్డు ఉత్తర్వులు ప్రకారం ఏ సర్వే నెంబర్లలో ఎంతెంత భూమి వారికి ఉన్నదో స్పష్టంగా పేర్కొనకపోవడం, అదే విధంగా రెవెన్యూ అధికారులు వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఎన్ని సర్వే నెంబర్లు నందు వారికి ఎంత విస్తీర్ణంలో భూమి ఉన్నదో స్పష్టంగా పేర్కొంనలేదన్నారు. ఇప్పటి వరకు ఎస్ ఆర్ వో కి ఇవ్వకపోవడం వల్ల మరియు ఎస్ ఆర్ ఓ పైన నుంచి ఐజి రిజిస్టర్ నుంచి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం సర్వేనెంబర్ 58 నుంచి మొదలుకొని సర్వే నెంబర్ 26 వరకు ప్రతి సర్వే నెంబర్ నందు (168) 41 గుంటలు నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల ఆ భూముల నందు నిర్మించబడి ఉన్న భవనాలకి, ఖాళీ ప్రదేశాలకి నిర్మాణంలో ఉన్న వాటికి అమ్మకాలు, కొనుగో లు, నిర్మాణ అనుమతులు వంటి అంశాలపై ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నా రు. అంతేకాకుండా సర్వే నెంబర్ 58 నుంచి 226 మధ్యలో కొన్ని సర్వే నెంబర్ల విస్తీర్ణం 41 గుంటల కన్నా తక్కువ ఉన్నా కూడా 41 నిషేధిత జాబితాలో పెట్టడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు.